ప్రజాశక్తి ఆదివారం అనుబంధం



నాకు స్ఫూర్తినిచ్చిన పుస్తకం

మే 17, 2009



నేపాల్ సంక్షోభం

హ్యాపీ బర్త్‌డే

(2009 మే 17 నుంచి
2009 మే 23 వరకు)

బి. మోక్ష
2సం॥, మే-18
లావణ్య-దామోదర్
అస్మత్‌పూర్-రంగారెడ్డి

బి. నాని
1సం॥, మే-20
లావణ్య-దామోదర్
అస్మత్‌పూర్-రంగారెడ్డి

శ్రీజ
6సం॥, మే-18
వరలక్ష్మి-మహేందర్
కాచిగూడ-హైదరాబాద్

ఎస్.కావ్య
5సం॥, మే-21
ఉషారాణి-కృష్ణమోహనరావు
ఏలూరు

పి. జాహ్నవి
3సం॥, మే-19
నిర్మల-సురేష్‌రాజు
రాజమండ్రి

డి. మంజుల
మే
శకుంతల-వేణు
కొత్తవపాడు-ప॥గో॥

సుమేరియా
1సం॥, మే-17
మైమూదా-ఖాన్‌పాషా
మనజిపేట-మ॥నగర్

జి. భవ్య
3సం॥, మే-17
కాంతమ్మ-కొండలరావు
శాంతినగర్-విశాఖపట్నం

ఎం.డి. ఇమ్రాన్
1సం॥, మే-2008
ఆశాబేగం-నిరంజన్
పొల్కెపాడు-మ॥నగర్

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి
ప్లాట్ నెం. 21/1, ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగం పల్లి,
హైదరాబాద్-500 020

డి. మనోజ్ కమార్
1సం॥, మే-2008
నాగజ్యోతి-రాఘవులు
రాజంపేట-కడప

ఇలియాస్
1సం॥, మే-20
ఖాజాబీ-రుక్మద్దీన్
పాణ్యం-కర్నూలు

సిహెచ్. ఆశాదీప్తి-ఆశాజ్యోతి
5సం॥, మే-19
రోజారాణి-శివశంకర్
కొలకలూరు-గుంటూరు

మనలో మాట

నిజమూ నిప్పు



నిప్పు నిజం లాంటిది. అవును.. మీరు చదివింది కరెక్టే! నిజం నిప్పులాంటిది అయినప్పుడు నిప్పు నిజంలాంటిది అని కూడా అనొచ్చు కదా! నిజం నిప్పులాంటిది కాబట్టే- అది అబద్ధాలను కాల్చేస్తుంది! అగ్నికీ, అబద్ధానికీ పడదు. అది ఆదినుంచీ ఉన్నదే!

దీపం మీద ప్రమాణం చేసి చెబితే అది నిజమని నమ్మే జనం ఉన్నారు మనదేశంలో. కొంతమంది దీపం ఆర్పి చెబుతామని అంటారు. బహుశా దీపంతో పాటు నిజాన్ని కూడా ఆర్పేయాలన్న అంతరార్థంతో కాబోలు!

నిక్కచ్చితనం నిరూపించుకోవడానికి నిప్పుల్లో దూకుతానని చెప్పేవాళ్లున్నారు. రామాయణంలో రాముడు సీత చేత అగ్నిప్రవేశం చేయించాడు. సీత పతివ్రతగా, పునీతగా ప్రసిద్ధి కెక్కింది అప్పుడే! మరి రాముడు అలాంటి నిరూపణకు ఎందుకు పూనుకోలేదని ప్రశ్నించవు మన పురాణాలు, కావ్యాలు. అది వేరే సంగతి!

జాతీయోద్యమంలో విదేశీ వస్త్ర దహనం గొప్ప దేశభక్తికి నిదర్శనం. ఊరూరా అది పెద్ద ఉద్యమంలా సాగింది. ఇక దిష్టిబొమ్మలను మంటల్లో తగలేయడం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఈ వరసలో చూసినప్పుడు నిరసన ప్రదర్శించటానికీ, నిజాన్ని నిరూపించుకోవటానికీ నిప్పుకు మించిన సాధనం మరొకటి లేనేలేదని చెప్పొచ్చు. తప్పుకూ నిప్పుకూ ఏమాత్రం పొసగదు.

కర్ర వంకర పొయ్యి తీరుస్తుంది అంటారు. దీని పరమార్థం కూడా ఇదేనేమో! తప్పుల్ని వంకల్ని సరిచేయడంలో నిప్పుకు మించిన నిపుణ ఇంకొకటి లేదు. అందుకే కాబోలు; అధికారం ఉంటుందో ఊడుతుందో తెలీని సంధికాలంలో ఫైళ్లదహనం పరమ సహజంగా చోటు చేసుకుంటుందని కొందరికి అనుమానం, మరికొందరికి నమ్మకం. నిప్పుకు కొంత గ్లామర్ కూడా ఉంది. అగ్గి రాముడు, అగ్గి బరాటా గట్రా.

ఏమైనా నిప్పుతో తస్మాత్... జాగ్రత్త!

★

ఈ సంచికలో....

టపా	...	2
రుచి	...	3
స్ఫూర్తి	...	4
సీరియల్	...	6
న్యాయ సలహాలు	...	11
బాల నేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
క్రైమ్‌కథ	...	17
చూద్దామా	...	18
కవిత్వమ్	...	21

ఇంకా...

కథ ... 8

రియాక్షన్

ఆరోగ్యం ... 10

పదే పదే ఆలోచించడం మానసిక వ్యాధా?



కూల్‌కూల్‌గా ... 22

బయటికెళితే టోపీ ఇంట్లో వుంటే కూలర్



తెల్సా ... 24

దిక్సూచి మొక్కలు



మధురఫలంపై సమగ్ర సమాచారం

మే నెల మొదటి ఆదివారం స్నేహ సంచికలో అట్టమీదికథగా మధురఫలం మామిడి గురించి సంపూర్ణ సమాచారమందించిన అంజనగారికి అభినందనలు. వడి, వేగంలలోనే కాక భావ వ్యక్తీకరణలోనూ రివర్స్ పెయింటింగ్ స్పెషలిస్ట్ సుబ్రమణియన్ గారు నిజంగా నిత్య యవ్వనులేననిపించింది. అతి పెద్దమామిడి చెట్టు, పిల్లల్ని కనే పాములు వంటి విచిత్రమైన అంశాలతో తెల్సా మమ్మాకట్టుకుంది. ఆరోగ్యంలో గ్యాస్ట్రబుల్ గురించి అవగాహన కలిగించడంతో పాటు, అది రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకున్నాం. కూల్ కూల్‌గాలో కళ్లజోళ్ల కొనేముందు ఏఏ అంశాలు పరిగణనలోకి తీసుకోవాలో అవగతం చేసుకున్నాం. కవిత్వంలోని రెండు కవితలూ భావగర్భితంగా అలరింపజేశాయి. మనలోమాటగా హ్యాపీడేస్ మనకు మే 16 వరకే. తర్వాత ఐదేళ్ళూ ఎవరు హ్యాపీగా వుంటారో లోగుట్టు పెరుమాళ్లకే ఎరుక!

– నేమాన సుభాష్ చంద్రబోస్,
ఇలిసిపురం, శ్రీకాకుళం.

'మనలో మాట' సూపర్

మధుర ఫలాలు మామిడి పండ్లు గురించి అట్టమీదికథ ఆద్యంతం ఆకట్టుకుంది. గని సీరియల్ ఆసక్తిదాయకంగా కొనసాగుతోంది. బాల నేస్తాలు బాగున్నాయి. రుచి అద్భుతంగా వుంది. మనలోమాట రియల్లీ సూపర్.

-బి. రాజేశ్వర్, పొన్కల్,
ఆదిలాబాద్.

ఆద్యంతం ఆకట్టుకుంది

వారం వారం పాఠకులకు కనువిందు చేస్తున్న ప్రజాశక్తి ఆదివారం అనుబంధం మమ్మల్నెంతో ఆకట్టుకొంటోంది. మొదటి పేజీనుండి చివరి పేజీ వరకు క్షుణ్ణంగా చదివే వరకు మనసు ఊరుకోవడంలేదు. ఏదో తెలియని శక్తి మమ్మల్ని కట్టిపడేస్తోంది. ఎన్నో రకాల అంశాలతో డాక్టర్ సలహాలు, వింతలూ విశేషాలు, చిన్న పిల్లల సరదా ఆటలు... ఇలా ఒకటేమిటి అన్ని వయసుల వారి మనసులను ఉల్లాసపరుస్తున్నాయి. ఆదివారం ఎంత త్వరగా వస్తుందా అని ఎదురు చూసేంతగా ఆదివారం అనుబంధం స్నేహ పెనవేసుకుపోయింది. మధురఫలం మామిడి గురించి మీరు తెలియజేసిన వివరాలు మమ్మల్ని ఆశ్చర్యంలో ముంచెత్తాయి. ఇన్ని ముఖ్య విషయాలు మాకు తెలియజేసినందుకు మీకు మా ధన్యవాదాలు.

-మదీన, అక్కయ్యపాలెం,
విశాఖపట్నం.

కమ్మటి పప్పు-పులుసు

బుల్లెట్ గ్రామంలోని మామిడి చెట్టు బాగుంది. కళ్ల మూసుకుని మైమరచి తినే పండు మామిడి. రాజులు, బైరాగులు, యోగులు, భోగులు జుర్రుకునే పండు మామిడి. వెయ్యి రకాల మామిడి పండ్లను వేలకోట్లమంది హాయిగా తింటారు. రకరకాల వంటకాలు, పచ్చళ్ళు, మామిడి తోరణాలు ఒకటేమిటి? మామిడి ఎల్లలు లేకుండా ఉపయోగపడే చెట్టు. చింత చిగురు పప్పు, కాకరకాయ పులుసు కమ్మగా ఉంటాయి. విజ్ఞాన ఖని తక్షశిల పాకిస్తాన్‌లో ఉండటం దురదృష్టకరం.

వాస్తు రామచంద్ర,
రాంజీ నగర్, నెల్లూరు.

చక్కటి వివరాలు చెప్పిన 'కూల్ కూల్'

అలనాటి నలంద విశ్వవిద్యాలయాన్ని, నలంద మ్యూజియాన్ని గురించి గుర్తు చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఒకనాడు అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం అవశేషాలను మాత్రమే ఇప్పుడు మనం చూడగలుగుతున్నాం. కూల్ కూల్‌గా లో కళ్లద్దాల గురించి, వాటి పుట్టుక గురించి, అవి కొనేముందు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించినందుకు డాక్టర్ విజయ్ గారికి కృతజ్ఞతలు. ఈ వారం అట్టమీది కథలో వచ్చిన మధుర ఫలం మామిడి పండు అంటే ఇష్టపడని వారు వుండరేమో. కానీ కాయల్ని పండ్లుగా మార్చే పద్ధతి వల్ల వాటికి ఇంతకు ముందున్న రుచి ఉండటంలేదు. పైగా ఆరోగ్యాలు కూడా పాడవుతున్నాయి. అద్దాన్ని తుడుచుకుని చూడు అంటూ ఆశారాజు గారు రాసిన కవిత్వం మమ్మల్ని ఆకట్టుకుంది. ఊసరవెల్లి రంగుల్ని మారుస్తుందని మాత్రమే తెలుసు. ఈవారం తెల్సా చదివిన తర్వాత అది ఎన్ని రకాలుగా చూడగలదో కూడా తెలుసుకున్నాము. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చాక రాబోయే ఐదు సంవత్సరాలు ఎందరికి హ్యాపీడేస్ అవుతాయో?

ఎస్.రాధ, ఆదిలాబాద్.

మధుర ఫలం ఆసక్తికరం

ఫల రాజుగా, భూలోక అమృత ఫలంగా వాసికెక్కిన మామిడి పండును గురించిన ఆసక్తికర విషయాలను మే 3వ తేదీనాటి స్నేహలో అట్టమీది కథ ద్వారా తెలుసుకున్నాం. వందల రకాల్లో లభించే మామిడిలో ఉండే పోషక విలువల గురించి తెలుసుకోడానికి ఈ కవర్ స్టోరీ తోడ్పడింది. వ్యాపార దృష్టితో పచ్చికాయలను రసాయనాలు ఉపయోగించి త్వరగా పండేట్లు చేస్తూ వాటి అసలు రుచిని మాయం చేస్తున్న వ్యాపారుల దుశ్చర్యలు బాధాకరం. ఇకనైనా వ్యాపార దృష్టితో కాక అసలు రుచిగల మామిడి పండ్లను అందించాలని నా మనవి. అలాగే గ్యాస్ ట్రబుల్ రావడానికి గల కారణాలను, నివారణోపాయాలను ఎలా పాటించాలో ఆరోగ్యం శీర్షిక ద్వారా తెలుసుకున్నాం. ఒకనాడు విజ్ఞాన వికాసాలతో కళకళలాడిన నలంద విశ్వవిద్యాలయం గురించిన విశేషాలను చూద్దామా ద్వారా అందించినందుకు కృతజ్ఞతలు. మాకెంతో ఇష్టమైన సొరకాయ దోసెల తయారీ, చింత చిగురు పప్పు తయారీ గురించి రుచి ద్వారా తెలుసుకున్నాం.

గొల్లమంద సురేష్ కుమార్,
సీతారాంపురం, ఖమ్మం.

★

అరటికాయ ముద్ద కూర

కావలసిన వస్తువులు

అరటికాయలు -6,
అల్లంముక్క - 1 అంగుళం,
ఉల్లిపాయలు - 2,
ఉప్పు - సరిపడా,
పచ్చిమిరపకాయలు / కారం- సరిపడా,
నూనె - ఓమాదిరి నేతి గిన్నెడు,
పోపు సామాను- కరివేపాకు

తయారుచేయు విధానం

అరటికాయలను రెండు, మూడు ముక్కలుగా కోసి నీళ్ళలో వేసి ఉడకపెట్టుకోవాలి. తరువాత ఉడక బెట్టిన అరటికాయ ముక్కలు ఒలిచి ముక్కలుగా చిదుపుకోవాలి. ఉల్లిపాయ్ఘలను చిన్న ముక్కలుగా కోసిపెట్టుకోవాలి. అల్లం, మిర్చి కూడా ముక్కలుగా చేసుకోవాలి. బాండీలో నూనెవేసి పోపు పెట్టుకోవాలి. అందులో ఉల్లిపాయ ముక్కలువేసి వేగిన తర్వాత చిదిపిన అరటి ముక్కలు, అల్లం, మిర్చి ముక్కలు కూడా వేసి వేయించుకోవాలి. తరువాత ఉప్పు, కొద్దిగా నీళ్ళు చల్లాలి. వేగిన తరువాత దించుకోవాలి.

కొబ్బరి హల్వా

కావసిన వస్తువులు

కొబ్బరి చిప్పలు - 2
బియ్యం -1/4 కిలో
నెయ్యి - 100గ్రా
యాలుకలు - 4
జీడి పప్పు - 10
కిస్మిస్‌లు - 10

తయారుచేయు విధానం

ముందుగా కొబ్బరి చిప్పలను తురుముకోవాలి. బియ్యాన్ని నాలుగు గంటల సేపు నీళ్ళలో నానబెట్టాలి. యాలకులు పొడి కొట్టి ఉంచాలి. బాగా మెత్తగా రుబ్బుకోవాలి. ఏ మాత్రం బరకగా ఉండకూడదు. గిన్నెలో పంచదారను వేసి కొద్దిగా నీళ్ళు పోసి స్టవ్ మీద ఉంచాలి. సన్నని సెగ మీద ఉంచాలి. తీగ పాకం రానిచ్చి రుబ్బిన కొబ్బరి, బియ్యపు పిండి వేయాలి. అది గట్టి పడిన తరువాత నెయ్యి పోసి కలపాలి. పళ్ళెంలో నెయ్యి రాసి దింపిన హల్వాని పళ్ళెంలో పోయాలి. పళ్ళెం అంతా సర్ది చాకుతో ముక్కలుగా కోసుకోవాలి.







బెండకాయ పచ్చడి

కావలసిన వస్తువులు

బెండకాయలు -1/2 కిలో,
పచ్చిమిరపకాయలు -100 గ్రా.
చింతపండు - నిమ్మకాయంత,
నూనె - గరిటెడు
పోపు సామాను,
వెల్లుల్లి గర్భాలు- రెండు,
జీలకర్ర - కొంచెం,
ఉప్పు- తగినంత.

తయారుచేయు విధానం

ముందుగా బెండకాయ ముక్కలుకోసి నూనెలో వేయించి పక్కన పెట్టుకోవాలి. పచ్చిమిర్చి గాట్లు పెట్టుకొని ఆ నూనెలోనే వేయించుకోవాలి. అవి వేగిన తరువాత దాంట్లోంచి తీసి పక్కన పెట్టుకొని పోపు వేసి పెట్టుకోండి. పచ్చిమిరపకాయలు, చింతపండు, ఉప్పు రోట్లో వేసి మెత్తగా దంచుకోవాలి. నలిగిన తరువాత వెల్లుల్లిపాయ, జీలకర్ర కూడా వేసి మెత్తగా నూరుకోవాలి. తరువాత వేగిన బెండకాయ ముక్కలువేసి కచ్చా పచ్చాగా నూరి పోపులో కలుపుకోవాలి. బెండకాయలు వేసి మెత్తగా నూరితే జిగురు జిగురుగా కంటికింపుగా ఉండదు. కంటికింపైతేనేగా పంటికింపయ్యేది.

కారపు బొబ్బట్లు

కావలసిన వస్తువులు

మైదాపిండి 1/2 కిలో, బంగాళ దుంపలు -1/2 కిలో
పచ్చి మిర్చి -4, అల్లం - అంగుళం ముక్క
నూనె - 1/4 కిలో, ఉప్పు - సరిపడా
తినే షోడా - చిటికెడు, పోపు సామాను,
కరివేపాకు

తయారుచేయు విధానం

ముందుగా మైదా పిండి కొంచెం, ఉప్పు, షోడా ఉప్పు వేసి పూరీ పిండిలాగా కాకుండా కొంచెం పల్చగా కలపాలి. తరువాత కొంచెం నూనె కలిపితే చేతికి అంటకుండా ఉంటుంది. దానిని పక్కన పెట్టండి. బంగాళదుంపలను రెండు లేక మూడు ముక్కలుగా కోసుకొని మెత్తగా ఉడికించుకోండి.



తరువాత పొట్టు తీసి పక్కన పెట్టండి. తరువాత అల్లం, మిర్చి, కరివేపాకు మెత్తగా నూరి పక్కన పెట్టండి. పొయ్యి మీద బాండీ పెట్టి కాలిన తరువాత నూనె వేయండి. కాగిన తరువాత పోపు వేసి నూరి పెట్టిన కారం ముద్ద, చితిపిన బంగాళదుంపలు వేసి బాగా వేగనివ్వండి. బంగాళదుంప ముక్కలుగా ఉండకూడదు. ఇది చల్లారిన తరువాత నిమ్మకాయంత సైజు ఉండలు చేసుకోండి. అలాగే మైదా పిండి కూడా ఉండలు చేయండి. ప్లాస్టిక్ పేపర్‌మీద నూనె రాసి మైదా వుండను పల్చగా తట్టండి. దానిమీద కూర ముద్దను కూడా పెట్టి పిండి చుట్టూ అంచులు పైకి లాగి కూర ముద్దను కవరు చేసి మరలా గుండ్రంగా పల్చగా తట్టండి. కూర పైకి కనబడ కూడదు. పొయ్యి మీద పెనం పెట్టి కొంచెం నూనె రాసి చేసిన బొబ్బట్టును దోరగా కాల్చండి. అలాగే కొంచెం నూనె వేసి తిరగ వేయండి. ఇవి వేడిగా తింటే బాగుంటాయి.

సిహెచ్ నర్సింగరావు
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



చెరగని ముద్ర

నాకు స్ఫూర్తినిచ్చిన పుస్తకం గురించి రాయమని కోరిన తడవుగానే నామదిలో మెదిలింది 'వీరతెలంగాణా విప్లవ పోరాటం-గుణపాఠాలు'. నేను డిగ్రీ చదువుకొనే రోజుల్లో (1973లో) ఈ



పుస్తకం మొదట ముద్రణ వెలువడింది. 1974లో విజయవాడలో నా డిగ్రీ చదువు పూర్తికాగానే హోల్‌టైమర్‌గా రావాలని నిర్ణయించుకొని రాష్ట్ర పార్టీకి తెలియజేశాను. ఆంధ్రాయూనివర్శిటీలో చేరి ఎస్ఎఫ్ఐలో పనిచేయాలని పార్టీ నిర్ణయించింది. ఆనాటి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మోటూరు హనుమంతరావు స్వయంగా పిలిచి "వీరతెలంగాణా విప్లవ పోరాటం" పుస్తకాన్ని బహూకరించి మరునాడే విశాఖపట్నం (విజయవాడ నుంచి) బయలుదేరాలని చెప్పారు. నా జీవితంలో మరపురాని సంఘటన అది. "వీరతెలంగాణా విప్లవ పోరాటం" పుస్తకం నా జీవితంపై చెరగని ముద్ర వేసింది. ఈ పుస్తకం గురించి సభలు, చర్చలు ఆ కాలంలో విస్తారంగా జరిగాయి. సుందరయ్యగారు ఈ పుస్తకాన్ని రచించడానికి చాలా శ్రమ తీసుకున్నారు. తెలంగాణా పోరాటం జరిగిన 20 ఏళ్ల తరువాత మరలా సమాచారాన్ని సేకరించుకొని పుస్తక రూపంలో తీసుకురావడం సామాన్యమైన పనికాదు. ఈ పుస్తకం విడుదల సందర్భంగా విజయవాడలో జరిగిన సభ ఎంతో ఉత్సాహాన్ని, స్ఫూర్తిని ఇచ్చింది. పార్టీ సభ్యుల ప్రత్యేక సభలో ఎంహెచ్‌గారు ఈ పుస్తకం గురించి మూడుగంటల పాటు వివరించారు. కామ్రేడ్ సుందరయ్యగారు 1972లో విజయవాడ కొత్తపేటలో జరిగిన బహిరంగ సభలో అతివాద, మితవాదులను ఎదుర్కోవడం గురించి ప్రస్తావిస్తూ, తెలంగాణా పోరాటంలో నాయకత్వం వహించిన తమకంటే ఇతరులు ఏరూపంగా పోరాటయోధులో చెప్పాలని సవాల్ విసిరారు. ఒకవైపున సిపిఐ నాయకులు అప్పుడాల్లా నలిపేస్తాం, వేళ్లు పెకలిస్తాం అని సిపిఎంపై హెచ్చరికలు చేయడం, మరోవైపున అతివాదులు, నయా రివిజనిస్టులంటూ సిపిఎంపై చేసిన నిందారోపణలు అన్నింటికీ 'వీర తెలంగాణా విప్లవ పోరాటం- గుణపాఠాలు' ద్వారా సమాధానం చెప్పారు. ఆనాటి నుంచి సుందరయ్యగారు చనిపోయేవరకు అనేకసార్లు ఆయన ఉపన్యాసాలు స్వయంగా విన్నా అంత ఉత్తేజపర్చిన ఉపన్యాసం వేరొకటిలేదని చెప్పొచ్చు. నేను ఆనాడు రాష్ట్ర పార్టీ కేంద్రమైన విజయవాడలో ఉన్నాను. మొదటి పొలిట్‌బ్యూరోలో ఉన్న ముఖ్య నాయకులంతా ఆ కాలంలో విజయవాడలో అనేక సభలకు హాజరయ్యారు. ముఖ్యంగా ఎకె గోపాలన్ ఈ సభలకు ఎక్కువగా హాజరయ్యేవారు. ప్రతి నాయకులు తమ ఉపన్యాస ప్రారంభంలో వీరతెలంగాణ విప్లవ పోరాటం గురించి తప్పకుండా ప్రస్తావించేవారు. పార్టీలోకి వచ్చిన ప్రారంభదినాల్లో ఈ పుస్తకం చదవడం, దానికి నాయకత్వం వహించిన సుందరయ్య, బసవపున్నయ్యగార్లు ఈ పోరాటం గురించిన రాసిన పుస్తకాలు, వ్యాసాలు నాపైనా, కామ్రేడ్ శారదపైనా అత్యంత ప్రభావం చూపించాయి. అందుకే మా మనవరాలికి ఏ పేరు పెట్టాలని చర్చించుకొనేటప్పుడు పెద్దగా తడుముకోకుండానే తెలంగాణ పోరాటంలో మొదట బలైన మహిళా కార్యకర్త చాకలి 'ఐలమ్మ' పేరు పెట్టాలని నిర్ణయించుకున్నాం. ఈ పోరాటంలో స్వయంగా పాల్గొని పార్టీలో నాయకత్వం వహించిన అనేక మంది నాయకులంటే ఎంతో స్ఫూర్తి కల్గేది.

వామపక్ష భావాలవైపు ఆకర్షించే తొలిరోజుల్లో జీవిత చరిత్రలు, పోరాట చరిత్రల ప్రభావం ఎక్కువగా వుంటుంది. నాకు హైస్కూల్ చదువు ప్రకాశం జిల్లాలోని మా స్వగ్రామం (నలదలపూర్)లోనే జరిగింది. వామపక్ష ఉద్యమం బాగా తక్కువగా జరిగిన కందుకూరు తాలూకా ప్రాంతమది. నాకు

పోరాటాలతో పాటు ఈ పుస్తకంలో అనేక నిర్మాణ విషయాలు కూడా దాగివున్నాయి. ఈ పోరాటం నుంచి అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తలు ఏ విధంగా తయారయ్యారో తెలుస్తుంది. కార్యకర్తల పట్ల నాయకులు తీసుకున్న శ్రద్ధ అత్యంత కీలకమైనది. కార్యకర్తల గురించి కామ్రేడ్ సుందరయ్యగారే స్వయంగా ఒక వ్యవస్థను రూపొందించారు. పార్టీ ఒడిదుడుకులు ఎదుర్కొన్నా హోల్‌టైమర్ల వ్యవస్థ పార్టీని ముందుకు నడిపించగలుగుతుంది. సుందరయ్యగారు తీవ్ర ఆరోగ్య సమస్యతో ఆస్పత్రిలోనుండగా పరామర్శించడానికి వచ్చిన ఆ నాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిని తెలంగాణా పోరాటంలో పాల్గొన్న కార్యకర్తల శిక్షలు తగ్గించడానికి, ఉరిశిక్ష నుంచి బయటపడ్డానికి సహాయపడాలని కోరారు. ప్రతికేసును స్వయంగా పరిశీలించి హైకోర్టు న్యాయవాదులతో చర్చించి వారిని కాపాడారు. పోరాటంలో నుండగా కృష్ణానది ఆవలి ఒడ్డున సైన్యం దాడులుచేయనుందని అందిన సమాచారం ప్రకారం కార్యకర్తలను అక్కడ నుంచి తప్పించడానికి స్వయంగా కృషిచేశారు. ముగ్గురు గజ ఈతగాళ్లను ఎంపికచేసి కృష్ణానది మహాప్రవాహాన్నికూడా ఈది పోలీసు దాడుల నుంచి కార్యకర్తలను కాపాడగలిగారు. వీరతెలంగాణ పోరాటం పోరాట చరిత్రగానే మిలిచిపోకుండా అనేక నిర్మాణ గుణపాఠాలను కూడా నేర్పింది. పోరాట జ్ఞాపకాలను నెమరువేసుకోవడం ద్వారా ప్రజాతంత్ర పని విధానం, పోరాటంలో సమరశీలత, ప్రజలతో మమేకం కావడం, కార్యకర్తలను తయారు చేసుకోవడం, ఆటుపోట్లను అధిగమించి మరింత మెరుగ్గా పనిచేయడానికి వీరతెలంగాణ విప్లవ పోరాటం గుణపాఠాలు దోహదపడుతుంది.

వ్యవసాయమంటే ఇష్టం. అందువల్ల కాలేజీలో చేరడం కూడా ఇష్టంలేదు. నా తల్లిదండ్రుల ఒత్తిడివల్ల... విజయవాడలో మా అమ్మమ్మ ఉన్నందువల్ల... విజయవాడ ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కాలేజీలో నన్ను బలవంతంగా పియుసిలో చేర్పించారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో ఎస్ఎఫ్ఐ పట్ల ఆకర్షితుడినై తరువాత సిపిఎంలో చేరాను. ఎస్ఎఫ్ఐ పట్ల ఆకర్షించబడినా వామపక్ష రాజకీయాలు, కమ్యూనిస్టు పార్టీల్లోనున్న విభేధాలపై అనేక అనుమానాలుండేవి. అందుకే ఎక్కువ పుస్తకాలు చదవడానికి పూనుకున్నాను. ఏ నాయకులతోటైనా విభేదమున్న విషయాలపై వాదించే తత్వముండేది. అందుకే ఆ వాదనకు సంబంధించిన పుస్తకాలు ఏవి దొరుకుతాయా అని వెతుక్కొనిమరీ చదివేవాణ్ని. భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ లాంటి వారి జీవిత చరిత్రలు ముందు బాగా ఆకర్షించాయి. వామపక్ష భావాలు పెరిగేకొద్దీ పోరాట చరిత్రలు ఎక్కువగా చదవడానికి ఆసక్తివుండేది. ఎకె గోపాలన్ జీవితమే ఒక పోరాటాల చరిత్ర. గోదావరి పెరులేకర్ రచించిన ఆదివాసీ తిరుగుబాటు (వర్లీ పోరాటం) లాంటి పోరాట చరిత్రలు ఎన్నో నాకు స్ఫూర్తి కల్గించాయి. అభ్యుదయ సాహిత్య పుస్తకాలు స్కూల్లో చదువుకొనే రోజుల నుంచి అభ్యసించడం అలవాటైంది. కొన్ని పుస్తకాలు ప్రారంభిస్తే చివరి వరకు ఆపకుండా చదవడం జరిగేది. ఒకసారి ఊళ్లో ఉండగా ఉన్నవ లక్ష్మీనారాయణ రచించిన 'మాలపల్లి' (బ్రిటీష్ ప్రభుత్వం నిషేధించింది) నవలను ఒక పగలూరాత్రి పొగాకు బేరన్ పొయ్యిలో కట్టెలేస్తూ చదివేశాను. జైల్లో గడిపిన అనేక సందర్భాలను పుస్తకాలు చదవడానికి వినియోగించాను. ఎమర్జెన్సీలో సుమారు పదినెలల రహస్యజీవితం గడిపిన కాలంలో కూడా లెనిన్, మావో, హోచిమన్‌ల ముఖ్యగ్రంథాలు చదివే అవకాశం లభించింది. పుస్తకం స్ఫూర్తినిస్తుందా? పోరాటం స్ఫూర్తినిస్తుందా? అంటే ఏ ఒక్కటో స్ఫూర్తినిస్తుందని తేల్చిచెప్పలేం. కానీ పుస్తకం కూడా విప్లవ ఆశయం కల్గిన ప్రతిఒక్కరికీ పోరాటాల్లో నిరుత్సాహం ఉన్నప్పటికి కూడా ముందుకు నడిపిస్తుందని ఘంటాపదంగా చెప్పగలం.

వీర తెలంగాణా విప్లవ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టులు, రైతునాయకులు చంపబడ్డారు. పదివేల మందికిపైగా కమ్యూనిస్టు కార్యకర్తలు, ప్రజాపోరాట యోధులు మూడు, నాలుగు సంవత్సరాల కాలం నిర్బంధ శిబిరాలలో, జైళ్లలో బంధీలయ్యారు. యాభైవేల మంది పైగా సానుభూతిపరులు పోలీసు క్యాంపుల్లోకి, మిలటరీ క్యాంపుల్లోకి ఈడ్చుకెళ్లి వారాలు, నెలల తరబడి, చిత్రహింసలు పాల్జేసి, కొట్టారు. వేలాది గ్రామాలకు చెందిన లక్షల మంది ప్రజలపై పోలీసు దాడులు, మిలటరీ దాడులు జరిగాయి. ప్రజలు క్రూరమైన లాఠీ దెబ్బలకు గురయ్యారు. ఈ దాడుల్లో ప్రజలు లక్షల రూపాయల విలువజేసే ఆస్తులను కోల్పోయారు. వేలాది మహిళలు మానభంగాలకు, నానారకాల అవమానాలకు, అత్యాచారాలకు గురయ్యారు. మొట్టమొదట్లో నైజాం, అతని రజాకార సాయుధ మూకాలూ, ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వానికీ, హైదరాబాద్ సంస్థానానికీ చెందిన సాయుధ బలగాలు ఐదేళ్లపాటు ఈ ప్రాంతంలో పాశవిక పోలీసు, మిలటరీ బీభత్సపాలనను సాగించాయి. హింసాకాండ ద్వారా ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి, చెదిరిపోయిన భూస్వామ్య పాలనను పునరుద్ధరించడానికి 50వేల మంది సాయుధ బలగాలనుపయోగించారు. ఈ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల భూమి రైతాంగానికి పంపిణీచేశారు. వెట్టిచాకిరీ రద్దుచేశారు. వడ్డీరేట్లు తగ్గించారు. రద్దుచేశారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేశారు. పీడించే ఫారెస్టు అధికారులను అడవుల నుంచి వెళ్లగొట్టారు. ఆటవిక తెగల ప్రజలు, ఫారెస్టు ప్రాంతానికి ఆనుకొని నివశిస్తున్న ప్రజలూ తమ శ్రమ ఫలితాన్ని స్వేచ్ఛగా అనుభవించగలిగారు. లక్షలాది ప్రజలు తమ జీవితంలో మొట్టమొదటిసారిగా రోజూ రెండుపూటలా భోజనం చేయగలిగారు. చారిత్రాత్మకమైన ఈ రైతాంగ తిరుగుబాటు నిరంకుశ నవాబు పాలనపై చావుదెబ్బ గొట్టింది. పోరాటాల్లో అగ్రస్థానం వహించింది తెలంగాణా విప్లవ పోరాటం.

గత 60 ఏళ్లలోనూ నేటి తరం మరో అలాంటి పోరాటాన్ని చూడలేకపోయాం. పరిస్థితులు అనుకూలిస్తే ప్రజలు ఉవ్వెత్తున ఎలా తిరగబడతారనేదానికి నిదర్శనమే ఈ పోరాటం. అందువల్లనే తెలంగాణ పోరాటం మట్టిలోనుంచి మహావీరులను సృష్టించింది. సామాన్య జనం అశేష సాహసాలను ఇందులో మనం చూడగలం. పోరాటాలతో పాటు ఈ పుస్తకంలో అనేక నిర్మాణ విషయాలు కూడా దాగివున్నాయి. ఈ పోరాటం నుంచి అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తలు ఏ విధంగా తయారయ్యారో తెలుస్తుంది. కార్యకర్తల పట్ల నాయకులు తీసుకున్న శ్రద్ధ అత్యంత కీలకమైనది. కార్యకర్తల గురించి కామ్రేడ్ సుందరయ్యగారే స్వయంగా ఒక వ్యవస్థను రూపొందించారు. పార్టీ ఒడిదుడుకులు ఎదుర్కొన్నా హోల్‌టైమర్ల వ్యవస్థ పార్టీని ముందుకు నడిపించగలుగుతుంది. సుందరయ్యగారు తీవ్ర ఆరోగ్య సమస్యతో ఆస్పత్రిలోనుండగా పరామర్శించడానికి వచ్చిన ఆ నాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిని తెలంగాణా పోరాటంలో పాల్గొన్న కార్యకర్తల శిక్షలు తగ్గించడానికి, ఉరిశిక్ష నుంచి బయటపడ్డానికి సహాయపడాలని కోరారు. ప్రతికేసును స్వయంగా పరిశీలించి హైకోర్టు న్యాయవాదులతో చర్చించి వారిని కాపాడారు. పోరాటంలో నుండగా కృష్ణానది ఆవలి ఒడ్డున సైన్యం దాడులుచేయనుందని అందిన సమాచారం ప్రకారం కార్యకర్తలను అక్కడ నుంచి తప్పించడానికి స్వయంగా కృషిచేశారు. ముగ్గురు గజ ఈతగాళ్లను ఎంపికచేసి కృష్ణానది మహాప్రవాహాన్నికూడా ఈది పోలీసు దాడుల నుంచి కార్యకర్తలను కాపాడగలిగారు. వీరతెలంగాణ పోరాటం పోరాట చరిత్రగానే నిలిచిపోకుండా అనేక నిర్మాణ గుణపాఠాలను కూడా నేర్పింది. పోరాట జ్ఞాపకాలను నెమరువేసుకోవడం ద్వారా ప్రజాతంత్ర పని విధానం, పోరాటంలో సమరశీలత, ప్రజలతో మమేకం కావడం, కార్యకర్తలను తయారు చేసుకోవడం, ఆటుపోట్లను అధిగమించి మరింత మెరుగ్గా పనిచేయడానికి "వీరతెలంగాణా విప్లవ పోరాటం - గుణపాఠాలు" దోహదపడుతుంది. వీరతెలంగాణా విప్లవ పోరాటం ప్రతికమ్యూనిస్టు తప్పకుండా చదవాల్సిన గ్రంథం. ★



మొదటి పొలిట్‌బ్యూరోలో ఉన్న ముఖ్య నాయకులంతా ఆ కాలంలో విజయవాడలో అనేక సభలకు హాజరయ్యారు. ముఖ్యంగా ఎకె గోపాలన్ ఈ సభలకు ఎక్కువగా హాజరయ్యేవారు. ప్రతి నాయకులు తమ ఉపన్యాస ప్రారంభంలో వీరతెలంగాణ విప్లవ పోరాటం గురించి తప్పకుండా ప్రస్తావించేవారు. పార్టీలోకి వచ్చిన ప్రారంభదినాల్లో ఈ పుస్తకం చదవడం, దానికి నాయకత్వం వహించిన సుందరయ్య, బసవపున్నయ్యగార్లు ఈ పోరాటం గురించిన రాసిన పుస్తకాలు, వ్యాసాలు నాపైనా, కామ్రేడ్ శారదపైనా అత్యంత ప్రభావం చూపించాయి. అందుకే మా మనవరాలికి ఏ పేరు పెట్టాలని చర్చించుకొనేటప్పుడు పెద్దగా తడుముకోకుండానే తెలంగాణ పోరాటంలో మొదట బలైన మహిళా కార్యకర్త చాకలి 'ఐలమ్మ' పేరు పెట్టాలని నిర్ణయించుకున్నాం. ఈ పోరాటంలో స్వయంగా పాల్గొని పార్టీలో నాయకత్వం వహించిన అనేక మంది నాయకులంటే ఎంతో స్ఫూర్తి కల్గేది.

సీరియల్

గని

జరిగినకథ:

గనిలో కార్మికులు జీతాలు పెంచమని అడగబోతున్నట్టు తెలుస్తుంది యాజమాన్యానికి. వెంటనే ముఖ్యులు సమావేశమౌతారు. కార్మికుల జీతాలను కూడా పెట్టుబడిగా పెట్టి కొద్ది నెలల పాటు రేషన్ మాత్రమే ఇస్తామని, ఆ తర్వాత లాభాల్లో వాటా ఇస్తామని చెప్పాలనుకుంటారు. గని విషయం పక్కన బెడితే తివారీ కుమార్తె పెళ్లి కుదురుతుంది. కార్మికుల జీవితాలను పిండి డబ్బు కూడబెట్టినందువల్లే తమ కుమార్తెకు పెళ్లి కావడం ఇంత ఆలస్యమైందేమోనని కూడా ఒకానొక సందర్భంలో అనుకుంటారు. ఎలాగైతేనేం పెళ్లి కుదిరి సమస్య ఒక కొలిక్కి రావడం తివారీ దంపతులకు సంతోషాన్నిస్తుంది. కానీ నిశ్చితార్థానికి బంధువుల్ని పిలవొద్దంటాడు తివారీ. తర్వాత...

తమిళ మూలం : **కె. చిన్నప్పభారతి**

అనువాదం : **వి. వెంకటేశ్వర**

(ఏడవ భాగం)

భర్తను అడిగింది "ఒక్కగానొక్క కూతురు! నిశ్చితార్థానికి బంధువుల్ని పిలవకపోతే, వాళ్లంతా పెళ్లికెలా వస్తారు?"

"వాళ్లు రాకపోతే పెళ్లి ఆగిపోతుందా?" నిర్లక్ష్యంగా కళ్లెగరేస్తూ ప్రశ్నించాడు. ప్రేమ మరో క్షణం పగ. అయినా చివరికి ప్రేమవైపే మొగ్గు. మాతృహృదయపు ప్రత్యేకత ఇదే! పురుషులకు దక్కని పవిత్రత.

ఆమె కళ్లల్లో నీళ్లుబికి వచ్చాయి. నెత్తురు పంచిన తల్లిదండ్రుల్ని గుర్తు చేసుకొంది. మాతృగర్భపు ఔన్నత్యం ఇవాల్టి హోదా తగ్గించి వేయగలదా? కానీ ఓ క్షణం అలానే కదా తన ఆలోచించింది!

అతడు కిటికీలోంచి అవతలివైపు చూస్తున్నాడు. మేఘాలు లేకుండా శుభ్రంగా కడిగినట్టుంది నీల గగనం. దీపశిఖలా మినుకు మినుకు మంటోన్న చెట్టు చివుళ్లు. పిల్లలు తరిమేయగా ఏ ఆధారమూ లేకుండా ఆరుబయట బతుకు వెళ్లబుచ్చుతున్న వృద్ధుల్లా చెట్టుకింద రాలి పడిన పండుటాకులు. ఎండ తీక్షతకు భూమి పైభాగం కుతకుతలాడుతోంది. అనేక రకాల వృక్షాల్లోంచి వస్తోన్న వాసన ఆ ప్రాంతాన్ని కదంబవనాన్ని మరిపిస్తోంది.

నిర్లక్ష్యభావంతో అంతసేపూ మౌనంగా ఉన్న తివారీ, బయటి వాతావరణం చేత ప్రభావితుడయ్యాడు కాబోలు "కన్నీళ్లు కార్చవచ్చు. కళ్లను పొడిచేసుకొంటామా? ఎంతో జీవితం ముందుంది" అన్నాడు.

అతడి అభిప్రాయాన్ని ఆమె గ్రహించింది. ఘనంగా జరగబోయే పెండ్లి వేడుకల్లో, ఆత్మవీణ మూగపోవచ్చునా? ఆత్మవీణ ఆలపించే మాతృసంగీతం పరిపూర్ణత్వం పొంది ఆనందార్ణవం పొంగి ప్రవహిస్తే ఎంత బాగుంటుంది! కానీ అలా జరగదా? చీకటి అలముకోవాలని ఉందా?

అమ్మాయి నిశ్చితార్థం జరిగాక, పెద్దమ్మ, పిన్ని, వాళ్ల పిల్లలూ పెళ్లి పూర్తయ్యేదాకా ఇక్కడే ఉండాలని ఆమె అభిలషించింది. వాళ్లకు నగలు కొనిపెట్టాలి. నిశ్చితార్థానికి పిలవకపోతే పెళ్లికి వస్తారా? రారు గాక రారు. వాళ్ల కూటికి పేదలే కానీ ఆత్మగౌరవానికి పేదలు కాదుగా! ఆహారమూ, ఆహార్యమూ, ఆడబంరంగా ఉన్నా అంతంతమాత్రంగానే ఉన్నా అందరిలోనూ ప్రవహిస్తున్నది ఒకే రకమైన రక్తమే కదా! స్పర్శ, రుచి, బాధ, వేదన అందరికీ ఒక్కలాగానే కదా! మరణించాక అందర్నీ దహించడమో, పూడ్చి పెట్టడమో, అంతా ఒకే విధంగానే కదా! మనుషుల మధ్య అడ్డుగోడగా నిలబడింది ఆడంబరత్వమే కదా! దీన్ని ఇతడికెలా తెలియజెప్పేది?

ఆమె భర్తను ఏదో అడగాలనుకొంది. కానీ అడగలేకపోయింది.

'మీ తరపు చుట్టాలూ, మావైపు బంధువులూ లేకుండా నిశ్చితార్థం చేసేయడం సమంజసమా? వియ్యాలవారు ఇదేం చోద్యమని అడగరా? అక్కడ ఎవరు కూచోవాలి? డబ్బుతో అంతా సాధ్యమని నమ్ముతున్నారా? పళ్లున్న తోటల్లే పక్షి వెదుక్కుంటూ వెళ్లినట్టు, డబ్బుండే వరకే ఈ మంత్రులూ, అధికారులుంటారు. అయినా వీళ్లు పదవుల్లో లేకుండా పోతే మీరు మాత్రం వాళ్లను తలచుకొంటారా? కోపతాపాలతో దూరం జరిగినా, మంచికీ, చెడ్డకూ పరుగుపరుగున వచ్చేది రక్త సంబంధీకులే. వాళ్లను పిలవకూడదని నేనైనా ఎలా ఆలోచించగలిగాను? ఇలా గతాన్ని నెమరేసుకొంది. అయితే అతడ్ని ప్రశ్నించే ధైర్యమే కొరవడింది.

ఆమె మౌనం దాల్చడంతో అతడు సహనం కోల్పోయాడు. "ఎందుకు మౌనంగా ఉన్నావు. మౌనం అన్నింటినీ తుంచేస్తుంది. ఆఖరుకు సంబంధాలను కూడా" నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ అన్నాడు. చిరునవ్వు నవ్వాలని ప్రయత్నించాడు. కన్నీటితో వాడిన పువ్వులాంటి చిరునవ్వు విరిసి వెలిసిపోయింది.

ఏకైక కుమార్తె. ఆస్తికంతటికీ వారసురాలు. ఈ తరుణంలో ఏ మనక్లేశమూ రాకుండా జాగ్రత్త పడాలి. ఆమె తన మాటగా కాకుండా అమ్మాయి అభిప్రాయంగా పేర్కొంటూ ఇలా అంది 'అమ్మాయి పెద్దమ్మ, పిన్ని వాళ్ల పిల్లలూ తనతో కలిసి ఉండాలని ముచ్చట పడుతోంది'.

"ఓసీ వెర్రిదానా! ఇదేమంత పెద్ద విషయం? మన పొరుగు బొగ్గుబావి యజమాని కుమార్తెలూ, మంత్రిగారి కుమార్తెలూ పెళ్లి పూర్తయ్యే దాకా మన ఇంట్లోనే ఉంటారు. మన అమ్మాయిలా వాళ్ళూ కాన్వెంటుల్లో చదివిన వాళ్లు. అందరూ ఇంగ్లీషులోనే మాట్లాడుకోవడం ఎంత గౌరవప్రదం! మన చుట్టాలు మాట్లాడే భాషే మన అమ్మాయి మాట్లాడితే ఏం బావుంటుంది!" అన్నాడు

తివారీ.

ఆమె ఏమీ మాట్లాడలేకపోయింది. ధన వ్యామోహం మానవుడి జ్ఞాననేత్రాలను మూసేస్తుంది. మంచి చెబితే బాధ మాత్రం మిగులుతుంది. ధనం సమకూరడం మొదలుపెట్టినప్పటినుంచి దాంపత్యజీవితం దెబ్బతింది. దూరంగా ఉన్న తమ బంగళాకు రోజూ అందమైన అమ్మాయిల్ని తీసుకొస్తున్నాడని అక్కడి పనిపిల్ల చెప్పింది. ఒక అమ్మాయి పుట్టగానే, దాంపత్య జీవితానికి తెరపడింది. వారసత్వం కోసమూ, కుటుంబజీవితం అనే గౌరవం కోసమూ మాత్రమే తమ అవసరం.

నిలదీస్తే, ఇంటికి రావడమే మానుకొంటాడు. అటువంటి పరిస్థితి వాంఛనీయమా? ఏదో జరిగేది జరగనీ. భర్త తనతో కాపురం చేస్తున్నాడు అనుకోవడంలోనే గొప్ప తృప్తి ఉంది. ఒకే గాడి చుట్టూ తిరిగే పశువులా ఇంట్లోనే పడిఉండే స్త్రీ మరోలా ఆలోచించగలుతుందా? అతడు తన యజమాని, అతడు తన రక్షణ కవచం అన్న హీనభావనతో ఆమె గడుపుతోంది. అది తనకు గౌరవాన్నిస్తుందని ఆమె అభిమతం. తన బాధనంతా దాచిపెట్టుకొని మీకేది గౌరవప్రదమని తోస్తే అదే చేయండి. కానీ మీరు పశ్చాత్తాపపడే తరుణం తప్పకుండా వస్తుంది అంది.

ఆమె అసంతృప్తి అతడ్ని విచలితుడ్ని చేసింది. తన భావాలను మరుగు పరచుకోవడానికి అతడు చేసిన ప్రయత్నం వల్ల అతడి మాటలు కృత్రిమంగా ధ్వనించాయి. చలువ గదిలో కూచుని అధికారం చెలాయించే అతడి ముఖం పొగమంచు వల్ల వికృతంగా మారిన కుక్క మొహంలా ఉంది. చెంపల మీదా, మెడ మీదా వేలాడుతోన్న కండ కుళ్లిపోయిన వంకాయలా ఉంది. కార్మికుల వల్ల సమస్యలు ఉత్పన్నమైనప్పుడు కూడా అతడు ఇంతగా ఆలోచించింది లేదు. ఆ సమస్యలు అతడ్ని పెద్దగా బాధించవు. కుటుంబ సమస్యలు తప్ప ఇతర సమస్యలు పట్ల అహంకారంతోనూ, అధికారదర్పంతోనూ వ్యవహరిస్తాడు.

ఇక మాట్లాడడానికి ఏమీ లేనట్టుగా ఆమె లేచి వెళ్లిపోయింది. రేపు జరగబోయే నిశ్చితార్థానికి ఎవరెవర్ని పిలవాలో అతడు నిర్ణయించుకోవాలి. ఎవరెవర్ని పిలువబోతున్నారో అతడు ఇదివరకే సూచనప్రాయంగా తెలియజేశాడు కదా!

కాలం గడవడమే తెలియలేదు. సంతోషంలోనైనా దుఃఖంలోనైనా కాలం వేగంగా కదులుతుంది కాబోలు! రాత్రయింది. సున్నం కొట్టిన గోడలా ఉంది వెన్నెల నిండిన ఆకాశం, గని వెలుపల అడవిలా ఉన్న మైదాన ప్రాంతాల్లో భూతాల్లా. ఎలుగుబంటుల్లా ఉన్నాయి చెట్లుచేమలు. దూరంగా మట్టిని కోస్తూ ప్రవాహం చేస్తోన్న శబ్దం జోలపాటలా ఉంది. చెట్లూ, నీడలూ లేని ప్రదేశాల్లో ఆ వాగు ప్రవహిస్తున్నపుడు చేయి తిరిగిన చిత్రకారుడు చేసిన చిత్రాన్ని కప్పిన తెరలా ఉంది మసకవెన్నెల. చెట్టుకొమ్మల మీద కూచున్న కొంగలూ, కాకులూ, చప్పుడు చేస్తున్నాయి. అవి ఏదో రహస్య సంభాషణ చేస్తున్నట్టు అనిపిస్తుంది. సరసరా పాకుతున్న పాములూ, వాటి బారిన పడకుండా తప్పించుకోవాలని ఎలుకలు చేస్తోన్న ప్రయత్నాలూ వాతావరణాన్ని పాడు చేస్తున్నాయి.

ఆ దృశ్యంతో లీనమైపోయిన మనస్సు, చెల్లా చెదురుగా పడివున్న జ్ఞాపకాలను నెమరేసుకొంటోంది. ఎడ్లబండి వ్యాపారం మొదలెట్టినప్పుడు చేతిలో చిల్లిగవ్వ లేదు. గుడికి ఎదురుగా చిన్న టిఫిన్ సెంటర్ నడుపుతోన్న తోడల్లుడికి తాను చేయబోతోన్న వ్యాపారం గురించి వివరించి ధన సహాయం చేయమని అడిగాడు. అప్పుడాయన "డబ్బివ్వడం నాకు సమస్యకాదు. కానీ బ్రాహ్మణుడికి ఈ వ్యాపారం సరైనదేనా అని నువ్వు ఆలోచించుకొన్నావా?" అని అడిగాడు. "బ్రాహ్మణ్యానికి వ్యతిరేకమైన పని చేయడం లేదుగా! మట్టి తవ్వి, బుట్టలోకి చేర్చి బండిలోకి వేసే పని నాది కాదుగా! యజమాని హోదా సంపాదించుకోబోతున్నాను. గుడికి వచ్చే అనేక ప్రముఖుల పరిచయ భాగ్యం కలిగింది. వాళ్ల మేడలూ, కర్మాగారాలూ అంటూ దినదినాభివృద్ధి చెందుతున్నారు. వాళ్లకు కంకర, ఇసుక, ఇటుకలు పగైరా సామాగ్రి కావాలి. నేను అడిగితే చాలు, అవన్నీ నా దగ్గరే కొనుగోలు చేస్తారు. పూర్తిగా కాకపోయినా కొంత మేరకైనా నా దగ్గర కొనుగోలు చేయకపోరు" అన్నాడు.

"సరే తీస్కో"! అంటూ తన కొద్దిపాటి పొదుపునూ అందించాడు తోడల్లుడు. ఆనాడు అతడి సహాయం లభించి ఉండకపోతే, తన ఎదుగుదలకు అవకాశమే వుండేది కాదు. ఇటువంటి బంధుత్వాన్ని తోసిరాజనడం ఎలా? అని శ్రీమతి అడిగినప్పుడు తన మనసుకు బాధగానే ఉంది. ఇవాళ్టి సంబంధానికీ తన ప్రతిష్ఠకూ లంకెపెట్టి పెండ్లి కొడుకు తరపు వారు దీన్ని గట్టిగా పట్టించుకొంటే మాత్రం అమ్మాయి జీవితం ఇబ్బందిపడాల్సి ఉంటుంది. ఇప్పుడేం చేయాలి? తల్లీ, భగవతీ! నువ్వే దిక్కు" అనుకొంటున్నప్పుడు కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

జ్ఞాపకాల బరువు తట్టుకోజాలని మనసు నిస్తేజమైపోయింది. అతడు సోఫాలో కాళ్లు జాపుకొని నిద్రపోయాడు.

6

నెలరోజులుగా శకుంతలాదేవి చెప్పనలవిగాని మనోవేదన అనుభవించింది. కూతురేమో పెద్దమ్మ, పిన్నమ్మ వాళ్ల పిల్లలు వచ్చి, పెండ్లి పూర్తయ్యేదాకా తనతో ఉండాలని పట్టుబడుతోంది. మరోపక్క, చుట్టాలు పెండ్లికి మాత్రమే రావాలనీ, నిశ్చితార్థ కార్యక్రమానికి రాకూడదనీ భర్త గట్టిగా చెప్పేశాడు. ఆమె ఏం చేయగలదు? ముందు నుయ్యి, వెనుక గొయ్యి అన్నట్టుగా ఉంది పరిస్థితి. అనివార్య పరిస్థితులు, బంధువులు నిశ్చితార్థానికి రాకుండా ఉండడానికి ఓ కారణాన్ని అన్వేషింపజేశాయి. తన పుట్టింటి తరపు వాళ్లు వస్తే నిశ్చితార్థమే ఆగిపోతుందనీ, పెండ్లికి వస్తే శుభం కలుగుతుందనీ లగ్నం పెట్టిన పురోహితుడు చెప్పినట్టుగా ఓ కథ అల్లింది. బంధువులకు ఏమి చెప్పడమా అని మథనపడుతున్న భర్తకు చెబితే అతడు ఎగిరి గంతేశాడు.

"నీవు మీ పుట్టింటివాళ్లకు ఈ కారణం చెప్పేయ్! నేను నా తోబుట్టువుల దగ్గర మా భార్య వైపు వాళ్ళు రాని పరిస్థితి ఏర్పడింది. వాళ్ల రాకుండా మిమ్మల్ని పిలుచుకు వెళితే, నాకు మా మామగారితో ఏదైనా తగాదా ఉందేమోనని వియ్యంకులు భావించే ప్రమాదం ఉంది. అని చెప్పి వాళ్లు రాకుండా చూస్తాను" అన్నాడు తివారీ.

ఆలుమగలిద్దరూ తమతమ బంధువుల దగ్గర ఈ మాటే చెప్పారు. అయితే ఆమె మనసులో అశాంతి. డబ్బు చేరగానే బతుకు కాస్తా నకిలీ బతుకయిపోయింది. రక్త సంబంధాలను సైతం దాచి పెట్టాల్సివస్తోంది. కన్న వాళ్లను గాలికొదిలేస్తున్నారు. మానవ సంబంధాలు నశించిపోతున్నాయి. స్నేహం ప్రశ్నార్థకమవుతోంది. సంబంధబాంధవ్యాలు లేని జీవితంలో ఆనందం ఉంటుందా? ధనమూ, దాన్ని ప్రేమిస్తోన్న వాళ్ళూ ఆర్ద్రత కొంచెం కూడా లేకుండా ఉండాలా? అనేక ఆలోచనలు ఆమె మనసులో చెలరేగాయి.

తివారీ, శకుంతలాదేవి తమ సరికొత్త స్నేహితులు ఇరవైమందిని తీసుకొని వియ్యంకుల ఇంటికి వెళ్లారు, నిశ్చితార్థం కోసం ఖరీదైన కార్లలో ప్రయాణం. తాము మోయగలిగినన్ని స్వర్ణ, వజ్ర, వైఢూర్య ఆభరణాలు ధరించి, కృతకంగా అలరించుకొన్న స్త్రీలు. వయసు ముదురుతున్నా ఇంకా యువకులుగానే కనిపించాలని తాపత్రయ పడుతోన్న పురుషులు.

తివారీ, మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉన్నాడు. ముప్పై ఏండ్ల క్రితం కాసుల కోసం పరితపించేవాడు. బండ్లు ఓడలయ్యాయి. మంత్రి పుంగవులు, వ్యాపారవేత్తలు, ఉన్నతాధికారులు ఈ స్థాయి వ్యక్తులతో, స్నేహమూ, సంబంధమూ పెట్టుకోగల స్థితికి ఎదిగాడు. ఇది పూర్వజన్మ సుకృతఫలమేనని భావించాడు. శకుంతలాదేవి పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం. ఆమెకు ముళ్లమీద కూచున్నట్టు ఉంది. తన ఏకైక కుమార్తె నిశ్చితార్థానికి తనవైపు బంధువుల్ని పిలవని పాపానికి ఎన్ని జన్మలెత్తినా పరిహారం వుండదు కదా అని దుఃఖభారంతో కుంగిపోతోంది.

(ఇంకావుంది)

కథ

రియాక్షన్

- బి.ఆర్.సి. మూర్తి

"నీకేమమ్మా కామాక్షమ్మ. నిక్షేపంగా ఇద్దరు మగపిల్లలు. పెళ్లిళ్ల అయిపోయినయ్. ఇండియాలో ఒకరు, ఆస్ట్రేలియాలో ఒకరు. అన్నయ్యగారు ఆస్తిపాస్తులన్నీ నీ పేరనే పెట్టార్ట కదా. నీ శేష జీవితానికి ఢోకా లేదు. మంచి చెడ్డా చూడ్డానికి నర్సుని పెట్టుకున్నావు కదా. ఇంక నీకేం దిగులు. హాయిగా భగవన్నామజపం చేసుకో" అంది పక్కింటి మీనాక్షమ్మ.

"నిజమే కానీ ఒంటరి బ్రతుకు అయిపోయింది. ఆయన కంటే ముందు నేను పోయినా బాగుండేది. నా పెద్ద కొడుకు పిడుగురాళ్లలో ఉంటాడు. పిడుగులు పడ్డా ఆ వూరు వదిలి రాడు. రెండోవాడు వారానికొకసారి ఫోను చేస్తాడు. ఎవరి పొట్ట తిప్పలు, ఎవరి సంసారాలు వాళ్లవమ్మ. అడ్డాలనాడు బిడ్డలు కానీ, గడ్డాలనాడా. నేనేం పాపం చేశానో పక్షవాతం జబ్బు పట్టుకుంది"

"కష్టాలు కలకాలం ఉంటాయా అక్కయ్యా. సగం రాత్రీ, సగం పగలు. మహా మహా సీతా దమయంతులే కష్టాలు పడ్డారు. మనం మానవ మాత్రులం".

"నాకు బ్రహ్మ ఇంత ఆయుష్షు ఎందుకు ఇచ్చాడో?"

"ఛా.. అవేం మాటలు. నీకు ఆర్థిక చింతలు లేవు కదా. ఆధ్యాత్మిక చింతన అలవర్చుకో"

కామాక్షమ్మ, మీనాక్షమ్మ పక్క పక్క అపార్టుమెంటుల్లో వుంటారు. ఒకళ్ల కష్టసుఖాలు ఒకళ్లకు చెప్పుకుంటారు. కుడి ఎడంగా ఇద్దరూ ఒక యీడు వాళ్లే. అందుకే వారిమధ్య అంత స్నేహం, సన్నిహితం ఏర్పడ్డాయి. 'బర్డ్స్ ఆఫ్ ది సేమ్ ఫెదర్ ఫ్లాక్ టుగెదర్' అని ఆంగ్లంలో ఒక సామెత ఉంది. ఇలాంటి వారిని దృష్టిలో వుంచుకునే కాబోలు.

▲ ▲ ▲

కామాక్షమ్మకు ఒక రోజు గుండెపోటు వచ్చింది. మీనాక్షమ్మే 108కి ఫోను చేసి హాస్పిటల్లో చేర్పించింది. తనే అన్నీ సపర్యలు చేసింది. డిశ్చార్జి చేసి ఇంటికి తీసుకొచ్చాక టెలిఫోను ఇండెక్సు చూసి కొడుకులకు ఫోను చేసింది. పెద్ద కొడుకు కోడలు వచ్చారు. కొడుక్కి క్రికెట్ పిచ్చి. కోడలికి సీరియళ్ల పిచ్చి. వీళ్ల వచ్చినందువల్ల కామాక్షికేమీ ఒరిగింది లేదు.

రెండో కొడుకు ఫోను చేసి ప్రాజెక్టు వర్క్ కంప్లీట్ కాలేదు. కోడల్ని పంపిస్తున్నానన్నాడు.

▲ ▲ ▲

టాక్సీ వాడికి డబ్బులిచ్చి పంపేసి ట్రావెల్ బ్యాగుతో ఇంట్లో అడుగుపెట్టింది రెండో కోడలు. అత్తగారు దాహం దాహం అంటుంటే ఎవరూ పట్టించుకోక పోవడం చూసి "యు పీపుల్ ఆర్ డెఫ్ ఆర్ వ్వాట్" అంటూ తన వెంట తెచ్చుకున్న మినరల్ వాటర్ బాటిల్ ఇవ్వబోయింది.

గయ్మని లేచింది పెద్ద కోడలు విమల. "కిరస్తానీ దానివి. నువ్వు అవతలకి పో, మేం లేమా శుశ్రూష చేయడానికి. ఓవర్ యాక్షన్ చెయ్యొద్దు".

"నేనూ ఈ ఇంటి కోడల్నే. నా పేరు మేరీ ద్వారకానాథ్. నేనూ ఆయనా పిట్స్ బర్గ్ వెంకటేశ్వర స్వామి గుళ్లో హిందూ సాంప్రదాయ పద్ధతిలో పెళ్లి చేసుకున్నాం. ఇదిగో మీ మరిది కట్టిన తాళి. ఫర్ ఆల్ పర్పసెస్ ఐ యామ్ ఎ హిందూ. ఆ మాటకొస్తే మానవత్వమే మతం. రామదాసు సిన్మా చూడకపోతే చూడు. నువ్వు తురక అంటే భక్త కబీరు చెప్పిన సమాధానం విను. అప్పటికి నీ మైండ్ సెట్ మారవచ్చు"

"అబ్బో వచ్చిందండీ సీమ దొరసాని. నీది తెల్ల తోలు అయినంత మాత్రాన బడాయి పోవాకు. నీమాత్రం ఎంగిలిపీచు (ఇంగ్లీషుకొచ్చిన తిప్పలు) మాకూ వచ్చు".

"ఎవరేం కామెంట్ చేసినా ఐ డోంట్ బాదర్. ఐ విల్ డూ మై డ్యూటీ" అంటూ చీరె తడుపుకున్న అత్తగార్ని కూర్చోబెట్టి వేరే పొడి చీర కట్టింది. దొడ్డంతా కలియజూసి తులసి చెట్టు నుండి నాలుగు ఆకులు తుంపింది. వాటిని ఒక గ్లాసు నీళ్లలో వేసి అతి కష్టం మీద అత్తగారిచేత ఒక గుటక నీరు మింగించింది. రెండో గుటక వేయకుండానే ఆమె ప్రాణాలు పంచభూతాల్లో కల్సి పోయినయ్. అచేతనంగా వున్న అత్తగారి పల్స్ చూసి "ఓహ్! గాడ్... షి కిక్డ్ ది బకెట్. మె హర్ సోల్ రెస్ట్ ఇన్ పీస్ ఇన్ హెవెన్" అంది బాధాతప్త హృదయంతో.

పెల్లుబికి వస్తున్న దుఃఖాన్ని ఆపుకుని, ధైర్యం కూడ గట్టుకుని అందర్నీ వుద్దేశించి ఇలా అంది. "లుక్ హియర్ లేడీస్ అండ్ జంటిల్మెన్. నేనెంత మాత్రం విదేశీ వనితను కాదు. మిసెస్ ద్వారకానాథ్ని. కట్టు, బొట్టు ఆచార వ్యవహారాలు ఆయన అన్నీ నాకు నేర్పారు. ఎప్పుడూ బొకేస్ పడవు, బ్రిక్ బ్యాట్స్ కూడా పడ్తయ్ అని ఆంగ్లంలో ఒక సామెత ఉంది. నా పట్ల మీకు సదభిప్రాయం ఉన్నా, దురభిప్రాయం ఉన్నా లెటజ్ సింక్ అవర్ డిఫ్రెన్సెస్ ఎండ్ పే హోమేజ్ టుది డిపార్టెడ్ సోల్"

శవ ఊరేగింపుతో తనూ వెళ్లడానికి



ఇంటికి వెళ్లేసరికి తాళం కప్ప ఇన్టాక్టుగా వుంది. హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంది. తాళ్లం తీసి లోపలకు అడుగు పెట్టిన కమలకు నోట మాట రాలేదు. గోడకు బిగించిన క్యాష్ టెష్టు తెరిచి వుంది. ఆత్రంగా అందులో వున్న కాగితం తీసి చదివింది. అందులో ఇలా వుంది. 'సారీ, వుయ్ ఆర్ ఎడ్యుకేటెడ్ అన్ ఎంప్లాయిడ్". పక్కవాటాలో టెన్త్ కుర్రాడు సైన్సు పరీక్షకు ప్రిపేర్ అవుతున్నాడు. 'ఎకార్డింగ్ టు న్యూటన్స్ థర్డ్ లా ఆఫ్ మోషన్, టు ఎవ్రీ యాక్షన్ దేర్ విల్ బి యాన్ ఈక్వల్ ఎన్డ్ ఆపోజిట్ రియాక్షన్' ఇది విన్న కమలకు పుండు మీద కారం చల్లినట్లైంది.

"ఎవరేం కామెంట్ చేసినా ఐ డోంట్ బాదర్. ఐ విల్ డూ మై డ్యూటీ" అంటూ చీరె తడుపుకున్న అత్తగార్ని కూర్చోబెట్టి వేరే పొడి చీర కట్టింది. దొడ్డంతా కలియజూసి తులసి చెట్టు నుండి నాలుగు ఆకులు తుంపింది. వాటిని ఒక గ్లాసు నీళ్లలో వేసి అతి కష్టం మీద అత్తగారిచేత ఒక గుటక నీరు మింగించింది. రెండో గుటక వేయకుండానే ఆమె ప్రాణాలు పంచభూతాల్లో కల్సి పోయినయ్. అచేతనంగా వున్న అత్తగారి పల్స్ చూసి "ఓహ్! గాడ్... షి కిక్డ్ ది బకెట్. మె హర్ సోల్ రెస్ట్ ఇన్ పీస్ ఇన్ హెవెన్" అంది బాధాతప్త హృదయంతో.

ఉద్యుక్తురాలవుతుండగా స్త్రీలు శ్మశానానికి వెళ్లకూడదని ఇరుగుపొరుగు వారించారు. మేరీ ఖిన్నురాలైంది. "మ్యాన్ ఈజ్ గోయింగ్ టుది మూన్. స్టిల్ వుయ్ ఆర్ వెడెడ్ టుది ట్రైమ్ ఆనర్డ్ కష్టమ్స్. మన ఈ దేశంలో పూనె లాంటి నగరాల్లో మహిళలు పురోహితులుగా వున్నారని, కొడుకులు లేకపోతే కూతుళ్లే తల్లిదండ్రులకు కొరివి పెడ్తున్నారని న్యూస్ చానెల్లో విన్నాను.ఈ ఆచారాలన్నీ సౌలభ్యం కోసం ఏర్పరచుకున్నవే. ఆఫ్టాల్ రూల్స్ ఆర్ మ్యాన్ మేడ్...

మాట మధ్యలోనే తుంచేసింది కమల. "నువ్వు మాకేం క్లాసు పీకఖ్ఖర్లేదు. వుయార్ ఎడ్యుకేటెడ్".

⅄ ⅄ ⅄

కర్మకాండ అయిపోయింది. కమలకు ఒకటే టెన్షన్. అత్తగారికి బోలెడు బంగారం వుండేదని పేరు. ఎక్కడ దాచిపెట్టిందో? హమ్మయ్య. లాకర్ని లొకేట్ చేసింది. తాళాల కోసం అత్తగారు పడుకున్న మంచం దిండుకింద చూసింది. ఉహు గత్యంతరం లేదు. పగలగొట్టాల్సిందే అని గుండ్రాయి తీసుకుని హ్యాండిల్ మీద బలంగా కొట్టింది. ఆ శబ్దానికి మేరీ అటుగా వచ్చింది.

"సీ.. సిస్టర్. వుయ్ ఆర్ మౌర్నింగ్ దిలాస్ ఆఫ్ అవర్ బిలవెడ్ మదరిన్లా. కుటుంబంలో జరిగిన విషాదం నుండి తేరుకోకముందే యు ఆర్ లుకింగ్ ఫర్ డాక్యుమెంట్స్. వాటీజ్ దిస్".

"నిమ్మకాయ పులుసు, మైండ్ యువర్ బిజినెస్" అంది కమల రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాననే ఉక్రోషంతో. టాపిక్‌ను డైవర్ట్ చేస్తూ "నీ రిటర్న్ ఫ్లైట్ టికెట్ ఏ రోజుకు బుక్ చేసుకున్నావు? నే వెళ్తానమ్మా మావూరు. ఐవిల్ గెట్ ఎలాంగ్. కొంప వదిలి వారం అయింది. వెళ్లి బూజులు, గీజులు దులుపుకోవాలి. ఆయన ఇటు నుండి ఇటే క్యాంపుకు వెళ్తారట. పెందలాడే ఇంటికెళ్తే వండుకోవచ్చు. ఏ పాటు తప్పినా సాపాటు తప్పదు కదా?" అంది కమల చిర్నవ్వు చిందిస్తూ.

"ఓకే. క్యారీ ఆన్" అని అక్కణ్ణుండి వెళ్లిపోయింది మేరీ.

"హమ్మయ్య... పీడాకారం పోయింది" అని సంతోషిస్తూ లాకర్‌లో వున్న వెండి, బంగారం తన సూట్‌కేస్‌లో సర్దుకుంది. పాపం వాటా ఇస్తాననుకుంది. విదేశాల్లో వుండి దండిగా సంపాదించుకున్నది చాలక..." అనుకుని తన తెలివికి తనే మురిసిపోయింది కమల.

⅄ ⅄ ⅄

బుక్ స్టాల్లో పేపరు కొని బస్సెక్కి విండో సీట్లో కూర్చుంది కమల. డ్రైవర్ రాలేదు. పేపర్ చదువుతూ ఒక చోట ఉలిక్కిపడింది. ఎందుకుంటే పిడుగురాళ్ల, పరిసర ప్రాంతాల్లో చోరీలు అధికంగా జరుగుతున్నాయనీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ పోలీసువారి సూచన. ఇది ఆన్యూస్ సారాంశం. ఇక చూస్కోండి కమల మనసు స్వాధీనంలో లేదు. తమ ఇల్లు సేఫ్‌గా ఉందా లేదా? ఇదే ఆలోచన.

రోడ్ షోల మూలంగా రాత్రి పదిగంటలకు చేరాల్సిన బస్సు పన్నెండింటికి గానీ చేరలేదు. దిగి ఆటోని పిల్చింది. "పది దాటితే ఒకటిన్నర రెట్లు మేడమ్" అన్నాడు ఆటో డ్రైవర్. అసలే విసుగులో వుందేమో "ఈ విషయం మాకు తెల్సు. మేం కొత్తగా ఆటోలో ప్రయాణించడంలేదు" అంది కమల.

ఇంటికి వెళ్లేసరికి తాళం కప్ప ఇన్‌టాక్ట్‌గా వుంది. హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంది. తాళ్లం తీసి లోపలకు అడుగు పెట్టిన కమలకు నోట మాట రాలేదు. గోడకు బిగించిన క్యాష్ టెష్టు తెరిచి వుంది. ఆత్రంగా అందులో వున్న కాగితం తీసి చదివింది. అందులో ఇలా వుంది. 'సారీ, వుయ్ ఆర్ ఎడ్యుకేటెడ్ అన్ ఎంప్లాయిడ్". పక్క వాటాలో టెన్త్ కుర్రాడు సైన్సు పరీక్షకు ప్రిపేర్ అవుతున్నాడు. 'ఎకార్డింగ్ టు న్యూటన్స్ థర్డ్ లా ఆఫ్ మోషన్, టు ఎవ్రీ యాక్షన్ దేర్ విల్ బి యాన్ ఈక్వల్ ఎన్డ్ ఆపోజిట్ రియాక్షన్' ఇది విన్న కమలకు పుండు మీద కారం చల్లినట్లైంది.

★



పదే పదే ఆలోచించడం మానసిక వ్యాధి?



అకస్మాత్తుగా జరిగిన సంఘటనను, విషయాలను భూతద్దంతో చూడడం, దాని గురించే పదే పదే ఆలోచించడం వల్ల ఆందోళన పెరుగుంది. ఇది ఇతర పనులపై ప్రభావం చూపుతుంది. ఆందోళన స్థాయి ఎక్కువైతే దాన్ని పానిక్ అటాక్ అంటారు. ఆనందంగా, ప్రశాంతంగా ఉంటూ, పాజిటివ్‌గా ఆలోచిస్తూ, మంచి ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం, యోగా వల్ల పానిక్ అటాక్‌ను దరిచేరకుండా చూసుకోవచ్చు. తమ కోసం తాము రోజుకు కనీసం గంటసేపు ఆనందంగా గడిపితే ఎలాంటి సమస్యలుండవు.

అకస్మాత్తుగా ఎదురైన సంఘటనకు స్పందించి ఆందోళన చెందుతారు. తరువాత దాని గురించే మళ్లీ మళ్లీ వారం రోజులు ఆలోచిస్తారు. దీంతో హార్మోన్ల సమతుల్యం దెబ్బతింటుంది. విషయం ఒక్కటే. కానీ దాని గురించి వివిధ రకాల ఆలోచనలు మొదలవుతాయి. దీంతో ఒత్తిడి ఎక్కువై, చిరాకు, కోపం పెరుగుతుంది. ఒత్తిడిని తట్టుకునే శక్తి లేక మెదడు షాక్ అవ్వడంతో కిందపడిపోతారు. తరువాత కొద్దిసేపయ్యాక లేచి తమ పనులు తాము చేసుకుంటారు. టెన్షన్ పెరిగినప్పుడు కాసేపు రిలాక్స్ అవ్వాలి. చాలా సందర్భాల్లో తాము కిందపడ్డ విషయం గుర్తుండదు. దీన్నే పానిక్ అటాక్ అంటారు. పానిక్ అటాక్ అనేది పురుషుల కన్నా మహిళల్లో, యువతుల్లో ఎక్కువగా కనిపిస్తుంది. పది మందిలో ఐదుగురు దీని బాధితులు.

ఆందోళన స్థాయి పెరిగితే...

అనుకోకుండా ఒక సంఘటన జరిగినప్పుడు, విషయం తెలిసినప్పుడు ప్రతి ఒక్కరిలోనూ ఆందోళన నెలకొనడం సహజం. అయితే ఈ ఆందోళన స్థాయి ఎక్కువైతే దాన్ని పానిక్ అటాక్ అంటారు. కడుపులో వికారంగా ఉండటం, గుండెలో దడ, చేతులకు చెమట, మళ్లీ కళ్లు తిరిగి కింద పడటమనేవి జరుగుతాయి. పడిపోతానేమోనన్న భయం పదేపదే కలగడమనేది ఈ వ్యాధి ముఖ్య లక్షణం.

నియంత్రణ కోల్పోతారు...

వెంట వెంటనే ఊపిరి తీసుకోవడం, ఎవరో గొంతు నులుముతున్నట్లు అనిపించడం, ముక్కు మూసేస్తున్నట్లు, కళ్లు తిరుగుతున్నట్లు, కడుపులో వికారంగా అనిపించడం, కిందపడుతున్నట్లు భావించడం జరుగుతాయి. చేతులు, కాళ్లు అదే పనిగా వణకడం, అరికాళ్లు, చేతుల్లో చెమట పట్టడం జరుగుతుంది. గుండె దడ ఎక్కువవుతుంది. ఈ దడకు చచ్చిపోతామనే భయం పుడుతుంది. వాంతి వచ్చేలా అనిపిస్తుంది. కడుపులో ఖాళీగా అనిపిస్తుంది, చేతులు కాళ్లలో తిమ్మిర్లు, కాళ్లు చేతులు చల్లబడతాయి, ఛాతిలో నొప్పి, పిచ్చెక్కినట్లు అటు ఇటు తిరగడం, వేడిగా ఊపిరి, వాళ్ల మీద వాళ్లకు నియంత్రణ తప్పుతున్నట్లు అనిపిస్తుంది. అకస్మాత్తుగా కళ్లు తిరిగి కిందపడిపోవడంతో పక్కనున్న వాళ్లు ఏమైందోనని భయాందోళనకు గురవుతారు. మళ్లీ కొన్ని సెకన్లు, లేదా గంటల్లో మామూలుగా అవుతారు. ఇంకొకరు చెబితే కాని ఏం జరిగిందో తెలుసుకోలేరు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే సగం రోజు తరువాత లేస్తారు. నిద్రపోయి ఫ్రెష్‌గా లేచినట్లు ఉంటారు. మనసులో ఎలాంటి బాధా ఉండదు. సమస్యను పదే పదే గుర్తుపెట్టుకుని ఆలోచించడం వల్ల రాత్రి పూట నిద్రపట్టక పోవడం జరుగుతుంది.

ఇలా ఎందుకు?

తమకు ఎదురైన సమస్యకు పరిష్కారం దొరక్కపోవడంతో, మనసులో ఏదో రకమైన భయం, ఆందోళన, ఒత్తిడి కలుగుతుంది. పరిష్కారానికి అతిగా ఆలోచించడం వల్ల ఆందోళన స్థాయి అతిగా పెరగడం వల్ల పడిపోతారు. అకస్మాత్తుగా ఒక కొత్త సంఘటనను ఎదుర్కొన్నప్పుడు ప్రతి ఒక్కరిలోనూ ఆందోళన మొదలవడం సాధారణం. కొంత మంది రెండు మూడు నిమిషాల్లో దీన్ని బ్యాలెన్స్ చేసుకుంటారు. మరికొంత మంది దీని గురించే నిరంతరం తీవ్రంగా ఆలోచించడం వల్ల ఆందోళన పెరుగుతుంది. సమస్య ఎదురైనప్పుడు మొదటి విషయాన్ని అర్థం చేసుకోవాలి. కొద్దిసేపయ్యాక ప్రశాంతంగా ఆలోచించి సమాధానం ఇవ్వాలి, సమస్యను పరిష్కరించుకోవాలి. పరీక్షకెళ్లే ముందు, ఇంటర్వ్యూ, టీవీ కార్యక్రమంలో పాల్గొంటున్నప్పుడు, మొదటి రోజు ఆఫీసుకెళ్లేటప్పుడు, ఇతర సంఘటనలప్పుడు ఆందోళన కలుగుతుంది. ఈ రకమైన ఆందోళన ఏ రంగంలో ఉన్నా ప్రతి ఒక్కరిలోనూ కలగడం సహజం. దీన్ని నియంత్రించు కోవడం వాళ్లచేతుల్లోనే ఉంటుంది.

డాక్టర్ ఎ.శేఖర్ రెడ్డి,
కన్సల్టెంట్
న్యూరోసైకియాట్రిస్ట్
యాక్సన్ హాస్పిటల్స్,
ఎస్ఆర్ నగర్, హైదరాబాద్.
ఫోన్ : 9848051452

ఎందుకు పెరుగుతుంది?

హార్మోన్ల అసమతుల్యం వల్ల ఆందోళన స్థాయి పెరుగుతుంది.

పెంపకం : అందరూ ఒకేరకమైన వాతావరణంలో పెరగరు. కొందరు స్వేచ్ఛగా పెరుగుతారు. మరికొందరు అదుపాజ్ఞనలతో ఎదుగుతారు. స్వేచ్ఛగా పెరిగిన వాళ్లు మానసికంగా ఎలాంటి ఇబ్బందులనైనా ఎదుర్కొనేలా ఉంటారు. వీరిలో భయాందోళనలు ఉండవు. అదుపాజ్ఞలతో ఎదిగిన వాళ్లలో భయాందోళనలు ఎక్కువ ఉంటాయి. ఆందోళన పెరగడానికి పెంపకం కూడా ఒక కారణం.

జన్యుపరమైనవి : ఇంట్లో తండ్రికి, తల్లికి ఆందోళన స్థాయి ఎక్కువ ఉంటే, తొందర స్వభావం, దుందుడుకు స్వభావం ఉంటే పిల్లల్లో కూడా ఈ లక్షణాలు వచ్చే అవకాశముంది.

పరిస్థితులు : అకస్మాత్తుగా పరిస్థితులు మారినప్పుడు, కొత్త వాతావరణానికి అలవాటు కాకపోవడం, చిన్న సమస్యను పెద్దగా ఆలోచించడం వంటివి చేస్తుంటారు. పైగా ఇటీవల కాలంలో పోటీ పెరిగింది. కొన్ని ఉద్యోగాల్లో టార్గెట్లు ఉంటాయి. ఇవి పెరిగి, వీటిని చేరుకోకపోవడంతో ఆ ఉద్యోగిలో ఆందోళన పెరుగుతుంది. పని వేళలు ఎక్కువ ఉండటం, దీంతో చిన్న విషయానికి కూడా అతిగా స్పందించడం అలవాటవుతుంది. ఒత్తిడితో ఆందోళన స్థాయి పెరుగుతుంది.

జీవనశైలి : సమయానికి తినకపోవడం, శారీరక వ్యాయామం లోపించడం, ప్రశాంతంగా ఉండలేకపోవడం, నిద్ర తక్కువవడం వంటివి కూడా దీనికి కారణంగా మారతాయి.

డయాగ్నోస్టిక్ సైకోమెట్రి : మనిషి మనస్తత్వం, వ్యాధి లక్షణం డయాగ్నోస్టిక్ సైకోమెట్రి ద్వారా తెలుసుకుంటారు. ఇందులో ఆందోళన, ఒత్తిడిని కూడా తెలుసుకోవచ్చు. సమస్యతో వచ్చిన వ్యక్తికి కొన్ని ప్రశ్నలు అడుగుతారు. కార్డులు చూపిస్తారు. ప్రశ్నలకు అతనిచ్చే సమాధానాలు, కార్డులు గుర్తుపట్టిన పద్ధతి ద్వారా స్థాయిని అంచనా వేస్తారు.

చికిత్స

బిహేవియర్ థెరపీ, రిలాక్సేషన్ ఎక్సర్‌సైజులు, సైకలాజికల్ మెడిటేషన్‌తో చికిత్స చేస్తారు. రోజూ అరగంట నుంచి గంట వరకు వీటిని ప్రాక్టీస్ చేయాలి. నెల రోజుల్లో వీళ్ల కోలుకునే అవకాశముంది. క్రమంగా ఆందోళన తగ్గుతుంది. దీని తరువాత తమపై తమకు ఆత్మవిశ్వాసం పెరిగేటట్లు కౌన్సిలింగ్ ఇస్తారు. బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు, పెళ్లి, ఇతర కార్యక్రమాలకు హాజరైనప్పుడు తాను పడిపోతాననే ఆలోచన వచ్చి, ఆందోళన పెరిగి నిజంగానే పడిపోతారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో బిహేవియర్ థెరపీలో నేర్పిస్తారు.

జీవన శైలిలో మార్పు

వేళకు భోజనం, నిద్ర, వ్యాయమం అన్నీ ప్రణాళికా బద్ధంగా జరగాలి. మొదటి జీవన శైలిని మార్చుకోవాలి. విషయాల పట్ల, అనుకోని పరిస్థితులు, సంఘటనలు ఎదురైనప్పుడు ఆందోళన చెందకూడదు. ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఎలా స్పందించాలనేది నేర్చుకోవాలి. ప్రతి విషయానికీ అతిగా స్పందించడం, అతిగా ఆలోచించడం చేయకూడదు. బ్యాలెన్స్‌గా ఆలోచించాలి. పిల్లలకు అవసరమైనంత స్వేచ్ఛ ఇవ్వాలి. అనవసరమైన అదుపాజ్ఞలతో పిల్లలను పెంచకూడదు. 12 నుంచి 20 ఏళ్ల వాళ్లలో ఈ సమస్య ఎక్కువ. ఈ వయసులో తల్లిదండ్రులు పిల్లలతో స్నేహితుల్లాగా మెలగాలి. వారి సమస్యకు పరిష్కారం చెబుతుండాలి. సమస్యను ఎలా ఎదుర్కోవాలో నేర్పించాలి. 30 నుంచి 50 ఏళ్ల వయసు వాళ్లు తమ విధి నిర్వహణలో అతిగా ఒత్తిడికి గురికాకూడదు. పాజిటివ్‌గా ఆలోచించడం అలవాటు చేసుకోవాలి. దీంతో అన్ని పనులూ సజావుగా సాగుతాయి. రిటైర్‌మెంట్ అయ్యాక ఏం చేయాలో ముందుగానే ప్లాన్ చేసుకోవాలి. ఎలాంటి ఆందోళనకూ గురికాకూడదు. పరిస్థితులకు అనుకూలంగా నడుచుకోవాలి. తమను తాము ట్రైనప్ చేసుకోవాలి. ఆహారంలో నారింజ పండ్లు, ఆకుకూరలు, మొలకెత్తిన గింజలు, కూరగాయలు, పళ్ల రసాలు ఎక్కువ తీసుకోవాలి. ఆందోళన స్థాయిని పెంచే నూనె పదార్థాలు, మసాలా పదార్థాలను తగ్గించాలి.

★

జి ఎల్ నరసింహారావు,
అడ్వకేట్,
3-4-778 నుండి 780/1,
బి-002, ప్రసాద్ ఎన్‌క్లేవ్,
బర్కత్‌పురా రోడ్,
హైదరాబాద్

బయటకు తీసుకురావడమెలా?

న్యాయవాది గార్కి నమస్కారములు. మా మిత్రుడు ఇంట్లో అలిగి హైదరాబాద్ వెళ్లాడు. అక్కడ హోటల్లో పని చేసుకుంటూ బతుకుతున్నాడు. గత రెండు నెలల క్రితం ఎవరో దొంగతనం చేసి మావాడితో మాట్లాడి వెళ్లారట. వాళ్లు దొంగలని తెలియక మా మిత్రుడు వాళ్లతో మాట్లాడాడు. ఆ తర్వాత పోలీసులు వచ్చి మా మిత్రునితో మాట్లాడిన వ్యక్తులు ఎక్కడ అని దబాయించి ఆ దొంగతనం కేసులో మావాడిని కూడా ఇరికించారు. దాంతో రెండు నెలల నుండి జైల్లోనే ఉంటున్నాడని వాళ్లమ్మ మాతో చెప్పుకుని బాధపడింది. అతన్ని బయటకు తీసుకురావడం కుదురుతుందా? వాళ్లు బీదవాళ్లు. ఏం చేయాలో చెప్పి మా మిత్రుణ్ణి కాపాడండి. మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటాం.

రమేష్, పదవ తరగతి, అనంతపురం.

మీ మిత్రుడు ఏ జైల్లో, ఏ పోలీస్ స్టేషన్ ద్వారా కేసులో ఉన్నాడో తెలుపలేదు. ఆ వివరాలు కావాలి. మీ మిత్రుడు అంటున్నారు. అతనికి 18 సంవత్సరాలు పూర్తయితే రెగ్యులర్ మెజిస్ట్రేట్ వద్ద, లేదంటే చిన్న పిల్లల కోర్టులో విచారణ జరుగుతుంది. మీ వాడి వయసు అవసరం. సదరు పోలీసువారిని కలిస్తే వివరాలు తెలుస్తాయి. బీదవాళ్లకు, మహిళలకు ఫీజు ఇచ్చే స్తోమత లేకుంటే న్యాయ సేవా సదన్ ఉంటుంది. ఆ అధికారి మీకు న్యాయవాదిని ఏర్పాటు చేయగలరు. పూర్తి వివరాలు లేనిదే ఏం చేయలేం. పూర్తి వివరాలతో సంప్రదించండి. న్యాయం జరిగేలా ప్రయత్నిస్తాం.

రావాల్సిన డబ్బు వస్తుందా?

నేను ఒక కంపెనీలో నాలుగు సంవత్సరాలుగా పని చేసేవాడిని. అక్కడ అధికారుల వత్తిడి వల్ల కంపెనీకి పోకుండా రాజీనామా చేశాను. నా రాజీనామాను రెండు నెలల వరకు యాజమాన్యం ఒప్పుకోలేదు. దాంతో నేను రెండు నెలలు కంపెనీకి వెళ్లలేదు. మా అగ్రిమెంట్ ప్రకారం రెండు నెలల ముందు నోటీసు ఇవ్వాలి. నేను అలాగే ఇచ్చాను. నా మిగతా బెనిఫిట్స్ కూడా రావాలి. దానికొరకు నేను ఏ కోర్టుకెళ్లాలి? ఏం చేయాలి? నాకు రావాల్సిన డబ్బు కంపెనీ నుండి వస్తుందా లేదా ? తెలుపగలరు.

శివ ప్రసాద్, హైదరాబాద్.

మీ అగ్రిమెంట్ కండిషన్ల ప్రకారం మీరు నడుచుకోవాల్సి ఉంటుంది. మీరు రెండు నెలల నోటీసు ఇచ్చానంటున్నారు. కావున మీ పరంగా తప్పులేదని నిరూపించి మీకు రావాల్సిన బకాయిలు (రిటైర్‌మెంటు) మీరు రాబట్టుకోవచ్చు. అసిస్టెంట్ కమిషనర్ పరిధిలో మీరు కంపెనీ మీద కేసు వేసుకోగలరు. షాప్స్ మరియు ఎస్టాబ్లిష్‌మెంట్ చట్ట ప్రకారం మీకు రావాల్సిన డబ్బు మీరు పొందవచ్చు. న్యాయవాదిని కలవండి. తనే విషయం చూసుకుంటారు.

★

చందమామ-3

బీర్బల్ కథలు

వచ్చే వారం మరోకథ



రెండుతో రెండు

హాయ్ చిన్నారులూ... పైనున్న అగ్గిపుల్లల బాక్సులోని రెండు పుల్లలను తీసి రెండు చతురస్రాలు చేస్తారా.



రంగులు అద్దేద్దాం

జవాబులు

ఎలా చేస్తారో :



రెండుతో రెండు:



విప్పగలరా?

పిడుగులూ! మీ బుర్ర పాదరసంలా పనిచేస్తోందో లేదో టెస్ట్ చేయాలనిపిస్తోంది. ఇదిగో ఇక్కడ ఇద్దరి చేతులను దారాలతో బంధించారు. మీరేం చేయాలంటే ఆ ముడులు విప్పకుండా చేతులను విప్పగలగాలి. ఎలాగో తెలియాలంటే జవాబుల్లో చూడండి.



నేర్చుకుందాం



ఎలా చేస్తారో...

పిల్లలూ... ఇక్కడ చిందర వందరగా పడివున్న ఈ పేపర్ ముక్కలన్నింటినీ కలిపితే ఇంగ్లీషు అక్షరం 'టి'ఆకారం వస్తుంది. మరి ఎంత త్వరగా చేస్తారో మరి.





కోడిపిల్లను చేద్దాం

హాయ్ ఫ్రెండ్స్... ఈ వేసవి సెలవుల్లో బాగా ఆడుకుంటున్నారా? సరే, మీకు కోడిపిల్ల బొమ్మ తయారు చేయడం వచ్చా. వస్తే సరే, రాకపోతేమాత్రం నేర్చుకుంటారా... కోడిపిల్లను తయారుచేయడానికి బోలెడు సామాన్లు కావాలనుకుంటున్నారేమో! ఏమీ అవసరంలేదు. మనం వాడేసిన కోడిగుడ్డుపెంకు, కాస్త దూది, చిన్న చిన్న అట్టముక్కలు, నలుపు స్కెచ్‌పెన్ను, గమ్, చిన్న సాటిన్ రిబ్బన్ ముక్క అంతే.

ఇక తయారుచేద్దామా... ముందుగా కోడిగుడ్డు డొల్లను తీసుకోండి. అది ఎటూ తెరచి వుంటుంది. దాన్ని శుభ్రంగా కడిగి ఆరనివ్వాలి. గుడ్డు సన్నగా వున్నవైపు పైకి వచ్చేట్టుగా పెట్టి పైన దూదిని గమ్‌తో అతికించాలి. అట్టముక్కను రెక్కల ఆకారంలో కత్తిరించుకుని రెండు వైపులా అతికించుకోవాలి. చిన్న సాటిన్ రిబ్బన్ తీసుకుని నాలుగు కుచ్చులు వచ్చేట్టుగా చేసి ముందు భాగంలో పెట్టుకోవాలి. కింద కాళ్ల భాగంలో మరో రెండు అట్టముక్కలను కత్తిరించి అతికించుకుంటే సరి. ఇక కోడిపిల్ల రెడీ... దాన్ని షోకేస్‌లో పెడితే ఎంత బావుంటుందో!

-అఖిల



నేపాల్ సంక్షోభం

ఏడాది క్రితం ఆవిర్భవించిన "సంఘీయ లోకతాంత్రిక్ గణతంత్ర నేపాల్ " తొలి రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొన్నది. మనందరికీ తెలిసిన నేపాల్ స్వతంత్ర రాజ్యంగా 1768 డిసెంబరు 21న ఉనికిలోకి వచ్చింది. అనేక పరిణామాల తరువాత 2007 జనవరి 15న రాజరికానికి స్వస్తి చెబుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 2008 మే 28న రాజరికం రద్దయి గణతంత్ర రిపబ్లిక్‌గా అవతరించింది. అధ్యక్షుడిగా రామ్ వరణ్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా పరమానంద ఝా ఎన్నికయ్యారు. ప్రధానిగా పుష్ప కమాల్ దహాల్ అలియాస్ ప్రచండ నాయకత్వంలో ఏర్పడిన నూతన రిపబ్లిక్ తొలి సంకీర్ణ ప్రభుత్వం ఏడాదికూడా నిండక ముందే కూలిపోయింది.

ఎం.కోటేశ్వరరావు

మూడు కోట్ల జనాభాతో ప్రపంచంలో 41వ స్ధానంలో ఉన్న నేపాల్ సముద్రతీరం లేని దేశాలలో ఒకటి. ఉత్తరాన చైనా, మిగిలిన మూడు వైపులా మనదేశం సరిహద్దులుగా కలిగి ఉంది. గౌతమ బుద్ధుడు పుట్టిన ఈ నేలలో ఆయన ప్రవచించిన బౌద్ధం ఆదరణ పొందలేదు.నూటికి 80శాతం మంది హిందువులుగా ఉంటూ ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా(అధికారిక మతంగా గుర్తింపు ఇచ్చారు) గతంలో ఉండేది.

నేపాల్ చరిత్ర

ఖాట్మండు లోయలో దొరికిన కొత్త రాతియుగ ఆధారాలను బట్టి ఆ ప్రాంతంలో మానవ జీవనం కనీసం తొమ్మిది వేల సంవత్సరాల నుంచి ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ప్రారంభంలో దాదాపు రెండున్నరవేల సంవత్సరాల పాటు కిరంత్ తెగవారు నేపాల్‌ను పరిపాలించినట్లు చెబుతారు. భారతీయ స్కంధపురాణంలో నేపాల్ మహత్మయ పేరుతో ప్రత్యేక విభాగమే ఉంది. వివిధ ఆధారాలు, రాతలను బట్టి క్రీస్తుపూర్వం వెయ్యవ సంవత్సరం నాటికి ఈ ప్రాంతంలో అనేక సంస్థానాలు, సమాఖ్యలు ఉండేవి. వాటిలో ఒకటి గౌతమ బుద్ధుడు (క్రీస్తుపూర్వం 563-483) జన్మించిన సాఖ్య ఒకటి. క్రీస్తుపూర్వం 250 నాటికి ఈప్రాంతమంతా మౌర్య సామ్రాజ్య ప్రభావంలోకి వచ్చింది.తరువాత గుప్త సామ్రాజ్యంలో భాగమైంది. తరువాత ఉనికిలోకి వచ్చిన అనేక సామ్రాజ్యాలలో అది అంతర్భాగంగా ఉండేది.చివరికి దక్షిణాది చాళుక్యులు కూడా దానిని స్వాధీనం చేసుకున్నారని,అంతకు ముందు వరకు అధికారంలో ఉన్న రాజులు బౌద్ధాన్ని ఆచరిస్తే వారి పాలనా కాలంలోనే హిందూ మతాన్ని ఆదరించటం ప్రారంభమైందని చరిత్ర చెబుతున్నది. పద్నాలుగవ శతాబ్దంలో కొన్ని సంవత్సరాల పాటు ఐక్య దేశంగా కొనసాగినప్పటికీ 1482లో ఖాట్మండు, పాటన్, భక్తపూర్ రాజ్యాలుగా విడిపోయింది. ముగ్గురు రాజుల మధ్య తరచూ వివాదాలు తలెత్తేవి. ఈ పూర్వరంగంలో గూర్ఖారాజు పృధ్వీ నారాయణ షా సరిహద్దులో ఉన్న భారత సంస్ధానాధీసులతో రాజీ చేసుకొని వారి వద్దనుంచి ఆయుధాలను, ఇతర సహాయం పొంది 1765లో దాడులను ప్రారంభించి ఖాట్మండు లోయను స్వాధీనం చేసుకున్నాడు. మూడు సంవత్సరాల తరువాత ఖాట్మండు వాసులు ఇంద్రజాతరలో మునిగి ఉండగా ఖాట్మండు పట్టణాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. ఇది ఆధునిక నేపాల్ ఆవిర్భావానికి నాంది.

తూర్పున తీస్తా నది నుంచి పశ్చిమాన సట్లెజ్ నదీతీరంలోని కాంగ్రా వరకు



రామ్ వరణ్ యాదవ్, ప్రచండ

తమదే అని నేపాలీ రాజు ప్రకటించుకున్నాడు.దానిలో భాగంగానే టిబెట్టుకూడా తమదే అని ప్రకటించటంతో టిబెట్ పాలకులతో యుద్ధం అనివార్యమైంది. ఆ పోరులో ఓడిపోయి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది.ఇదే సమయంలో బ్రిటీష్ ఇండియా పాలకులతో కూడా సరిహద్దు సంస్థానాల విలీనంపై వివాదం వచ్చింది. దాని పర్యవసానమే 1815-16లో ఆంగ్లో-నేపాలీస్ యుద్ధం జరిగింది. దానిలో నేపాలీ గూర్ఖాలు శతృవులతో ఎంత భయంకరంగా వ్యవహరిస్తారో బ్రిటీష్ వారికి తెలిసి వచ్చింది. అదే తరువాత గూర్ఖా రెజిమెంట్ ఏర్పాటుకు నాంది. ఆ యుద్ధం సౌగాలీ సంధితో ముగిసింది. నేపాల్ ఆక్రమించిన సిక్కిం, తెరాయ్ ప్రాంతాన్ని బ్రిటీష్ వారికి తిరిగి అప్పగించింది. ఆ తరువాత రాజకుటుంబంలో కీచులాటలు ప్రారంభమయ్యాయి. దానిని అవకాశంగా తీసుకొని 1846లో సైన్యాధికారి జంగ్ బహదూర్ రాణా రాజకుటుంబంపై తిరుగుబాటు చేశారు. రాజరిక అనుకూల వాదులకు, తిరుగుబాటుదార్లకు మధ్య జరిగిన పోరులో చివరకు రాణా విజయం సాధించి రాజును నామమాత్రంగా చేసి తాను ప్రధానిగా అధికారాన్ని చేపట్టారు. బ్రిటీష్ వారికి అనుకూలంగా మారి ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో సిపాయిల తిరుగుబాటును అణచేందుకు నేపాల్ రాణా బ్రిటీష్ వారికి సహకరించాడు. దానికి ప్రతిఫలంగా గతంలో తాము నేపాల్ నుంచి పొందిన తెరాయ్ ప్రాంతంలో కొంత భాగాన్ని తిరిగి నేపాల్‌కు బ్రిటన్ అప్పగించింది. తరువాత 1923లో నేపాల్ రాజరికాన్ని గుర్తిస్తూ బ్రిటన్ స్నేహ సంధిని చేసుకుంది. రాణాలు తమ పాలనలో బానిసత్వాన్ని రద్దు చేసినప్పటికీ అంతకంటే నిరంకుశ పాలన సాగించారు.

భారత స్వాతంత్ర్య ఉద్యమ ప్రభావం నేపాల్‌పై పడింది. బ్రిటీష్ వారికి అనుకూలంగా ఉన్న రాణాల నియంతృత్వానికి వ్యతిరేకంగా 1940 దశకంలో ప్రజాస్వామ్యం కోసం ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. రాజకీయపార్టీలు అవిర్భవించాయి. బ్రిటీష్, అమెరికన్ సామ్రాజ్యవాదుల కుట్రలో భాగంగా స్వాతంత్ర్యం ప్రకటించుకున్న తమ అంతర్భాగం టిబెట్‌ను 1950 దశకంలో కమ్యూనిస్టుల నాయకత్వంలోని చైనా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. సామ్రాజ్యవాదుల మాటలు నమ్మి నెహ్రూ ప్రభుత్వం చైనా నుంచి మిలిటరీ ప్రమాదం ఉందని, దాన్ని ఎదుర్కొనే పేరుతో నేపాల్‌లో జోక్యం చేసుకుంది. రాణాల పాలనను తొలగించాలంటే సాయుధపోరాటమే మార్గమని నిర్ణయించిన నేపాలీ కాంగ్రెస్ 1950 నవంబరులో ఆయుధాలను చేపట్టింది. రాణాలు దిగివచ్చారు. 1951లో రాణాల ప్రతినిధి ప్రధానిగా, నేపాలీ కాంగ్రెస్‌నాయకులు ఇతర మంత్రులుగా సంకీర్ణప్రభుత్వం ఏర్పడింది. ప్రవాసంలో ఉన్న నేపాల్ రాజు త్రిభువన్‌కు తిరిగి రాజరికం సంక్రమించింది. అయితే ఈ ప్రభుత్వం తొమ్మిదినెలలు మాత్రమే ఉంది. అదే ఏడాది అమలులోకి వచ్చిన తాత్కాలిక రాజ్యాంగం ప్రకారం నేపాలీ కాంగ్రెస్ నాయకుడు ఎంపి కొయిరాలాను రాజు ప్రధానిగా నియమించాడు. అయితే ఏడాది కాలంలోనే పార్టీ విధానాలకు, తాత్కాలిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారనే కారణంతో నేపాలీ కాంగ్రెస్ నుంచి ఎంపి కొయిరాలాను బహిష్కరించారు. నేపాలీ కాంగ్రెస్‌లో తలెత్తిన విభేదాలను ఆసరా చేసుకున్న రాజు రాజ్యాంగాన్ని పక్కన పెట్టి తనకు అనుకూలమైన వారితో ప్రభుత్వాలను ఏర్పాటు చేయించారు. ఏదోఒక సాకుతో ఎన్నికలను వాయిదా వేశారు. దాంతో 1957లో నేపాలీ కాంగ్రెస్, కమ్యూనిస్టు, ఇతర పార్టీలు తిరిగి ఉద్యమబాట పట్టాయి. దాంతో రాజు దిగి వచ్చి ఎన్నికలు జరిపేందుకు అంగీకరించాడు. ఆమేరకు 1959లో జరిగిన ఎన్నికలలో నేపాలీ కాంగ్రెస్ మూడింట రెండువంతుల మెజార్టీతో అధికారానికి వచ్చింది. అయితే

కత్వాల్

తాజా సంక్షోభానికి కారణం ?

సంపూర్ణ మెజారిటీ లేని ప్రచండ నాయకత్వంలోని మావోయిస్టు పార్టీ సంకీర్ణ ప్రభుత్వంలోని సమస్యలను అర్థం చేసుకోవటంలో, ఏకాభిప్రాయ సాధనలో వైఫల్యం కారణంగా పరిణామాలు ప్రభుత్వ పతనానికి దారితీశాయన్నది ఒక అభిప్రాయం. అయితే ప్రజలలో మావోయిస్టులు రేకెత్తించిన ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం వ్యవహరించకపోవటంతో జనం ఆశాభంగం చెందారని, స్వంత పార్టీలో కూడా అసంతృప్తి తలెత్తిందని అందువలననే సమస్యను పరిష్కరించుకొనే అవకాశం ఉన్నా ప్రచండ అధికారం నుంచి వైదొలిగారన్నది మరి కొందరి అంచనా. మావోయిస్టుల వ్యవహార సరళిని సంకీర్ణంలోని రెండవ పెద్ద పార్టీ కమ్యూనిస్టుపార్టీ(యుఎంఎల్) కూడా అంగీకరించలేదు. ఏకాభిప్రాయ సాధనకు ప్రచండ తిలోదకాలిచ్చినట్లు విమర్శించింది. నేపాల్ సైనిక దళాలప్రధాన అధికారి కత్వాల్ మరికొద్దినెలల్లో పదవీ విరమణ చేయనున్నారు. మావోయిస్టులను అణచివేసేందుకు గతంలో అమెరికా, ఐరోపా దేశాలనుంచి అవసరమైన ఆయుధాలను దిగుమతి చేసుకున్నారు. మావోయిస్టు గెరిల్లాలను అందరినీ సైన్యంలో చేర్చుకొనే అర్హతలు లేవని, వారిని చేర్చుకుంటే సైన్యంలో రాజకీయాలు తలెత్తుతాయని అందువలన వారిని ప్రత్యేక భద్రతా సిబ్బందిగానో లేక ఇతర ఉద్యోగాల్లో నియమించాలని ఆయన చెప్పారు. రాజరికశక్తులకు మద్దతు ఇచ్చిన ఎనిమిది మంది సైనిక జనరల్స్‌ను రిటైర్ చేయించాలని ప్రచండ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని కోర్టు ఆమోదించలేదు. మావోయిస్టు గెరిల్లాలను సైన్యంలో చేర్చుకొనే ఒప్పంద అంశం పరిష్కారం అయ్యేంతవరకు సైన్యంలో కొత్తవారిని చేర్చుకోకూడదని రక్షణశాఖ కత్వాల్‌ను ఆదేశించింది. సైనిక దళాల క్రీడా పోటీలకు మావోయిస్టు గెరిల్లాలు తమ జట్లను పంపటంతో రెగ్యులర్ సైనిక జట్లను పంపేందుకు కత్వాల్ అంగీకరించలేదు. రక్షణశాఖ ఆదేశాన్ని ధిక్కరించి కత్వాల్ కొత్త సైనికుల రిక్రూట్‌మెంట్‌కు నిర్ణయించారు. ఈ చర్యలను ప్రభుత్వ ధిక్కారంగా ప్రచండ భావించి పదవి నుంచి ఎందుకు తొలగించకూడదో సంజాయిషీ కోరారు. దానిని కత్వాల్ తిరస్కరించారు. మరోవైపు రాష్ట్రపతి రామ్ వరణ్ యాదవ్ సర్వసైన్యాధిపతి హోదాలో ప్రభుత్వ నిర్ణయాన్ని తోసిపుచ్చి కత్వాల్‌ను పదవిలో కొనసాగాలని ఆదేశించారు. ఈవివాదంలో ప్రభుత్వ వైఖరిని కమ్యూనిస్టుపార్టీ(యుఎంఎల్) కూడా వ్యతిరేకించింది. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించింది. దాంతో ప్రచండ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

ఈ వ్యాసం రాసిన సమయానికి అందిన వార్తల మేరకు పార్లమెంట్‌లో మూడవ పెద్ద పార్టీ అయిన కమ్యూనిస్టుపార్టీ(యుఎంఎల్) నాయకత్వంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఈ ప్రభుత్వానికి నేపాలీ కాంగ్రెస్, మధేశీ డెమాక్రటిక్ ఫ్రంట్ మద్దతు తెలిపాయి. ఆదివారం నాడు నాలుగు చోట్ల నిరసన సభలను నిర్వహించనున్నట్లు మావోయిస్టులు ప్రకటించాయి. పార్లమెంట్‌లోని 601 స్థానాలకు గాను ప్రపంచ నాయకత్వంలోని మావోయిస్టు పార్టీకి229, నేపాలీ కాంగ్రెస్‌కు 114, కమ్యూనిస్టుపార్టీ(యుఎంఎల్)కు 109, మధేశీ డెమోక్రటిక్ ఫ్రంట్‌కు 83 స్థానాలున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 301 స్థానాలకు గాను ఈ పార్టీల బలం 306గా ఉంది.

గిరిజా ప్రసాద్ కొయిరాలా, ప్రచండ

మరుసటి ఏడాది రాజు కుట్రచేసి ప్రజా ప్రభుత్వాన్ని, రాజకీయ పార్టీలను రద్దు చేసి పార్టీ రహిత పంచాయతీ వ్యవస్థ పేరుతో మూడు దశాబ్దాల పాటు నిరంకుశపాలన సాగించాడు. దానికి వ్యతిరేకంగా తిరిగి ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. దానికి నేపాలీ కాంగ్రెస్‌తో పాటు నేపాలీ కమ్యూనిస్టుపార్టీ(ఎం), నేపాలీ కమ్యూనిస్టుపార్టీ(ఎంఎల్)తో సహా ఏడు పార్టీలు నాయకత్వం వహించాయి. ఆ ఉద్యమ ధాటికి దిగివచ్చిన రాజు 1989లో రాజ్యాంగ సంస్కరణలు అమలు చేస్తామని, బహుళపార్టీల వ్యవస్థను అనుమతిస్తామని ప్రకటించక తప్పలేదు. ఆ మేరకు 1991లో ప్రజాస్వామిక నేపాల్ అవతరించింది. ఆ ఏడాది జరిగిన ఎన్నికలలో 205 స్థానాలకు గాను 114 సీట్లు తెచ్చుకొని నేపాలీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజాస్వామ్య ఉద్యమంలో కలిసి పనిచేసిన ఐక్యతా అనుభవంతో నేపాలీ కమ్యూనిస్టుపార్టీ(ఎం),ఎంఎల్ పార్టీలు 1991లో నేపాలీ కమ్యూనిస్టుపార్టీ(యుఎంఎల్)గా విలీనమయ్యాయి. 1994లో నేపాలీ కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రభుత్వం కూలిపోయి మధ్యంతర ఎన్నికలు జరిగాయి. కమ్యూనిస్టుపార్టీ(యుఎంఎల్) మైనారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ ప్రభుత్వం తొమ్మిదినెలలు మాత్రమే అధికారంలో ఉంది. తరువాత 1997లో నేపాలీ కాంగ్రెసేతర పార్టీలు సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఆ ప్రభుత్వం భారత్‌తో కుదుర్చుకున్న మహాకాళీ ఒప్పందంపై విభేదాలు తలెత్తి కమ్యూనిస్టుపార్టీలో చీలిక వచ్చింది. మరుసటి ఏడాది జరిగిన ఎన్నికలలో సంభవించిన ఓటమి, ఇతర అనుభవాలతో 2002లో విడిపోయిన కమ్యూనిస్టుపార్టీలు మరోమారు విలీనమయ్యాయి. 2001 జూన్ ఒకటవ తేదీన నేపాల్ రాజు బీరేంద్ర, ఆయన సతీమణిని దారుణంగా హత్య చేశారు. ఆ మారణకాండలో అనేక మంది మరణించారు. తాను కోరుకున్న యువతిని వివాహం చేసుకొనేందుకు రాజు,రాణి అంగీకరించనందున వారి కుమారుడు దీపేంద్ర ఈ దారుణానికి పాల్పడినట్లు వార్తలు వచ్చాయి. అయితే దీపేంద్ర కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దాంతో బీరేంద్ర సోదరుడు గ్యానేంద్ర సింహాసనాన్ని అధిష్టించాడు. రాజు గ్యానేంద్ర 2003లో పార్లమెంట్‌ను రద్దు చేశాడు. ఆ నిరంకుశ చర్యకు నిరసనగా మరోమారు ఆందోళన జరిగింది. తరువాత రాజు అత్యవసర పరిస్థితిని ప్రకటించాడు. తిరిగి మరోమారు ఉద్యమం ప్రారంభం. ఇదే సమయంలో ప్రచండ నాయకత్వంలోని మావోయిస్టులు నేపాలీ రాజరికానికి వ్యతిరేకంగా 1996 నుంచి సాయుధపోరాటం జరిపారు. రాజరికానికి వ్యతిరేకంగా తమదైన పంథాలో పోరాడుతున్న నేపాలీ కాంగ్రెస్, నేపాలీ కమ్యూనిస్టుపార్టీ(యుఎంఎల్) ఇతర పార్టీలు 2005లో మావోయిస్టులతో రాజరికానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఒక ఒప్పందానికి వచ్చాయి. మావోయిస్టులను అణచే పేరుతో మొత్తం పార్లమెంట్‌ను రద్దుచేసి తానే సర్వాధికారిగా రాజు ప్రకటించుకున్నాడు. దానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళన కారణంగా రద్దు చేసిన పార్లమెంటును పునరుద్ధరిస్తానని, ప్రజలకు అధికారం అప్పగిస్తానని గ్యానేంద్ర 2006 ఏప్రిల్ 24న ప్రకటించాడు. ఆమేరకు సమావేశమైన పార్లమెంట్ తనకున్న అధికారంతో రాజు అధికారాన్ని తొలగిస్తూ దేశాన్ని లౌకిక రాజ్యంగా ప్ర కటించింది. హిందూ రాజ్యం అనే హోదాను రద్దు చేసింది. ఈ మేరకు 2007 డిసెంబరు 28న రాజ్యాంగాన్ని సవరిస్తూ పార్లమెంట్ తీర్మానించింది. అఖిలపక్ష ప్రభుత్వం ఏర్పడింది.

2008 ఏప్రిల్ పదిన తొలి రాజ్యాంగ ప్రతినిధుల ఎన్నిక జరిగింది. మే 28న జరిగిన తొలి రాజ్యాంగ సభ రాజరికాన్ని రద్దు చేస్తూ తీర్మానించింది. దీంతో 249 సంవత్సరాల రాజరికపాలన అంతమైంది. పదిహేను రోజుల్లో రాజు గ్యానేంద్ర రాజభవనం వదలి పోవాలని ఆదేశించింది. రాజభవనం నారాయణహితిని పురావస్తుశాలగా మార్చేందుకు నిర్ణయించింది. రాజు స్థానంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని నియమించాలని నూతన రాజ్యాంగం పేర్కొన్నది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక 2008 జూలై 19న జరిగింది. నేపాలీ కాంగ్రెస్ అభ్యర్థిగా రామ్ వరణ్ యాదవ్, మావోయిస్టుల అభ్యర్థిగా రామ్ రాజా ప్రసాద్ సింగ్ పోటీ పడ్డారు. ఎన్నికకు అవసరమైన 298 ఓట్లు ఇద్దరికీ రాకపోవటంతో మరోమారు ఎన్నిక అవసరమైంది. ఆ ఎన్నికలో యాదవ్‌కు పోలైన 590 ఓట్లలో 308 తెచ్చుకొని విజయం సాధించారు. ఆ తరువాత ఆగస్టు 15, 2008న మావోయిస్టు నాయకుడు పుష్పకమాల్ దహాల్ అలియాస్ ప్రచండ ప్రధానిగా సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది.

★

రాజభోగం

నేపాల్ చివరి రాజు గ్యానేంద్ర రెండుసార్లు సింహాసనాన్ని అధిష్టించటం విశేషం. రాజరికానికి వ్యతిరేకంగా సైన్యాధిపతి మోహన్ షంషేర్ జంగ్ బహదూర్ రాణా జరిపిన తిరుగుబాటు సమయంలో రాజు త్రిభువన్ ఇతర కుటుంబ సభ్యులు భారత్‌కు పారిపోయారు. పిల్లవాడిగా ఉన్న గ్యానేంద్ర మాత్రం ఖాట్మండులోనే ఉండిపోయాడు. రాణా తన అధికారానికి ఒక ముసుగుగా ఉంచుకొనేందుకు 1950 నవంబరు ఏడున గ్యానేంద్రను రాజుగా, తనను ప్రధానిగా ప్రకటించుకున్నాడు. అయితే మనదేశంతో కుదిరిన ఒప్పందం మేరకు గ్యానేంద్ర తాత త్రిభువన్‌ను తిరిగి రాజుగా నియమించేందుకు రాణా అంగీకరించాడు. ఆమేరకు 1951 జనవరిలో గ్యానేంద్రను తొలగించి త్రిభువన్‌ను ప్రతిష్టించారు. 2001 జూన్ ఒకటిన రాజభవన్‌లో జరిగిన మారణకాండలో రాజు, రాణి, మూడు రోజుల తరువాత రాకుమారుడు మరణించటంతో గ్యానేంద్ర తిరిగి రాజయ్యాడు. అయితే ఈ మారణకాండ వెనుక గ్యానేంద్ర హస్తం ఉందని నేపాలీలు భావిస్తున్నారు. అందువల్లనే అతన్ని పదవీచ్యుతుని గావించినపుడు ఎలాంటి వ్యతిరేకత వ్యక్తం కాలేదు. 'అధికారాంత మందు చూడవలె ఆ అయ్య సౌభాగ్యముల్' అన్నట్లు శివాలయానికి వెళ్లిన రాజుపై కొందరు రాళ్లు విసిరి తమ నిరసన వ్యక్తం చేశారు.

గ్యానేంద్ర దంపతులు

తన 60వ జన్మదినం జరుపుకొనేందుకు రాజు ఎనిమిదివందలకు పైగా అతిథులను ఆహ్వానించి అవసరమైన రక్షణ సిబ్బందిని ఏర్పాటు చేయమన్న కోరికను ప్రభుత్వం తిరస్కరించింది. దేశంలో రక్షించాల్సిన పౌరులెందరో ఉన్నారని పేర్కొన్నది. దాంతో హాజరైన అతిథులు 115 మంది మాత్రమే. ఆ మాజీ రాజు ఇప్పుడు తన ఆత్మకథను రాసుకుంటున్నారు. రాజభవనం పోయింది గాని రాజుగా సంపాదించిన అపారమైన ఆస్తులు, పది భవనాలు గ్యానేంద్ర ఆధీనంలోనే ఉన్నాయి.

క్రైమ్ కథ

- యర్నాగుల సుధాకరరావు

ఈ మెయిల్

ఇద్దరూ కలిసి బార్‌లో తాగుతూ కోటిరూపాయలలతో ఏంచేయాలో ఆలోచన చేశారు.ఈలోగా కోటి రూపాయలు దోపిడీ చేయడానికి ఖుద్దూ తనవెనుక ఇద్దరు గూండాలతో రంగంలోకి దిగి తాను రైల్వేస్టేషన్‌వద్ద ఉన్న యస్‌టిడి బూత్‌వద్ద కాపువేసి తన సెల్ పని చేయనందున ఫోన్ ద్వారా డైరెక్షన్లు ఇవ్వసాగాడు.

రంజని నైట్ యస్‌టిడి సెంటర్‌లో కూర్చుని ఉంది. అదో రైల్వే స్టేషన్ ఏరియా. బిజీగానే ఉంటుంది. అక్కడ మూడు షిఫ్టులలో ముగ్గురు పనిచేస్తుంటారు. ఆరోజు నైట్‌డ్యూటీలో బిజీగా ఉంది. ఎదురుగా బల్లమీద కూర్చున్నాడు ఒక ఆగంతకుడు. కావాలనే రంజనితో మాట్లాడాడు. ప్రతి పది నిముషాలకు ఒకసారి ఫోన్‌లో ఎవరితోనో హిందీలో మాట్లాడాడు. రంజని అతడిని క్రీగంట గమనిస్తూనే ఉంది. అతడు ప్రతిక్షణం బిజీగానే ఉన్నాడు. ఏదో చేయకూడనిది చేస్తున్నాడు. అంత రాత్రివేళ హడావుడిగా ఉన్నాడు. ప్యాసింజర్లు వస్తూనే ఉన్నారు. ఉన్న రెండు ఫోన్లలో మాట్లాడుతూనే ఉన్నారు. పక్కనే ఉన్న నెట్‌లో ఈమెయిల్ చేస్తూనే ఉన్నారు. నైట్ ఎక్స్‌ప్రెస్ వెళ్లిపోవడంతో ఆసెంటర్‌లో బిజీ తగ్గింది.

రంజని ఎదురుగా ఆగంతకుడు ఒక్కడే ఉన్నాడు.రోడ్డుమీద జనాలుకూడా పలుచబడ్డారు. "ఎవరు మీరు? ఎవరితో ఇన్ని ఫోన్లు మాట్లాడారు?" నవ్వుతూ అడిగింది.

"ఈ సిటీ నాకు కొత్త. ఇక్కడో ఫ్రెండున్నాడు. వాడితో మాట్లాడుతున్నాను. వాడు వచ్చాక ఇద్దరం కలిసి వేకువజామున వచ్చే ఎక్స్‌ప్రెస్‌కు వెళ్లిపోవాలనుకుంటున్నాం" చెప్పి రెండు టీలు ఆర్డర్ ఇచ్చాడు.

రంజని టీ తాగుతూనే నెట్‌లోకి వెళ్లి 160బై2.కామ్ లోకి వెళ్లి లోకల్ పోలీసు ఇన్‌స్పెక్టర్ సెల్‌కు మెసేజ్ ఇచ్చింది. అంతవరకు బల్లమీద కూర్చున్న ఆగంతకుడు నెట్‌వైపుకు వచ్చి "మీకు ఒకవైపు యస్‌టిడి మరోవైపు నెట్ బాగానే ఉందికానీ, ఒక్కటే ఇబ్బందిగా ఉంది. ఒక యువతిని నైట్ డ్యూటీలో మీయజమాని వేయడం" అని నవ్వుతూనే సిస్టమ్‌లోకి చూశాడు. అప్పటికే ఆమె నెట్ క్లోజ్ చేసేసింది.

"రోజూ ఇలా నైట్ డ్యూటీ నాకు తగలదు. ఈషిఫ్టులో ఉన్న అబ్బాయి రానప్పుడు నన్ను వేస్తారు. అయితే నా బాడ్‌లక్ నేను నైట్‌డ్యూటీలో ఉన్నప్పుడు ఏదో క్రయిమ్ జరుగుతూనే ఉంది" చెప్పి గలగల నవ్వింది.

"వ్హాట్? క్రయిమ్ జరగడం ఏంటి?" రెట్టించాడు.

"ఏముంది? పెద్ద దోపిడీ జరిగింది. ఆ ముఠా అంతా దోచుకుని పోతూ ఇక్కడే పలువురికి ఫోన్లు చేసుకుంది. దాంతో పోలీసులు ఆరా తీసినపుడు ఈ యస్‌టిడి నుంచి ఫోన్లు చేశారని తెలుసుకుని నన్ను యక్షప్రశ్నలతో విసిగించారు. మొత్తానికి దొంగల్ని పట్టుకున్నారు. ఇప్పుడు ఆకేసులో కోర్టులో నన్ను సాక్షిగా వేశారు. ఉదయం వెడితే సాయంత్రం వరకు కోర్టు వరండాలో పడిగాపులు పడాలి. ఇదే చేయని నేరానికి శిక్ష అంటే ......మన పనిలో మనం ఉంటే సరిపోదు. ఇప్పుడు మన చుట్టూ ఏమి జరుగుతుందో అది కనీసం క్రీగంట గమనిస్తేగాని కుదిరిచావదు"

"వెరీ ఇంట్రస్టింగ్. అయితే నేను చాలా సేపట్నించి ఇక్కడే ఉన్నాను. నేను కొత్తవాడిని. మరి నన్ను ఎందుకు నీ అబ్జర్వేషన్‌లో పెట్టుకోలేదు. ఇలాగేనా నీవు నీచుట్టూ ఏముందో గమనించేది?" తెరతెరలుగా నవ్వుతూ అడిగాడు.

రంజని కూడా తెరలు తెరలుగానే నవ్వింది.

"నేను గమనించకపోలేదు. అందంగా చురుగ్గా ఉన్నావు. మధ్యలో హిందీలో ఫోనుల్లో మాట్లాడుతున్నావు. నాబిల్లు వందరూపాయలకు పైగానే ఇచ్చావు. నీలాంటివాడిని అనుమానించకపోతే నేను మళ్లీ పోలీసు ఇంటరాగేషన్‌కు దొరికిపోకతప్పదు. ఆపాట్లు పడలేం. కోర్టులది ఒకదారి. పోలీసు ఇంటరాగేషన్‌కు టైమ్‌తో పని ఉండదు. ఉదయం పిలిచి రాత్రి వరకు ఆరాణాల్లో పడిగాపులు ఇక పిచ్చెత్తించే ప్రశ్నలతో చంపుతారు.ఇక ఇలాంటి పబ్లిక్‌ప్లేసెస్‌లో పనిచేయకుండా ఉందామంటే... ఈ జీతంతోనే జీవనం సాగేది కాబట్టి తప్పదు. అందుకే నాచుట్టూ గమనిస్తుంటాను"

మరింతగా నవ్వాడు ఆగంతకుడు. "సరే గమనించానన్నావు. ఇప్పుడు నాలో ఏమి అనుమానించావు?"

రంజని సన్నగా నవ్వి "నువ్వో క్రిమినల్‌వి. నీమనుష్యులతో నీవు ఈసిటీలో నేరాలు చేస్తున్నావు. అదే నేరమో నాకు తెలియదు. నీగురించి పోలీసులకు నెట్ ద్వారానే తెలిపాను" అని చెప్పి అతడి కళ్లలోకి చూసింది.

"ఇండియన్ పోలీసులు ఇలా అర్థరాత్రి అపరాత్రి వేళల్లో నీవు ఇచ్చే ఈమెయిళ్లు చూడరు. వారు చూసేసరికి నేను కలకత్తాలో ఉంటాను. ఇక నీవు ఉండాల్సింది ఇలాంటి యస్.టి.డి.బూత్‌లలో కాదు. నేరుగా పోలీసుశాఖలో ఉండాలి.నువ్వు చాలా తెలివైనదానవు. నాలాంటి వాడిని ఇట్టే పసిగట్టావు. పెద్ద పొరపాటు చేశావు. పోలీసులకు సమాచారం అందించావు.వారు వచ్చేలోపు నేను వెళ్లిపోతాను. నువ్వు అరిచి గీ పెట్టి ఇక్కడ స్థానికులతో పట్టించే యోచనలో పడవద్దు.చంపి పారిపోవడానికి వెనుకాడను" అని నల్లని పిస్తోలు తీసి చూపించి జేబులో వేసుకున్నాడు.

"పిస్తోలుతో ఉన్నావంటే నీవు ఖరీదైన క్రిమినల్‌వే. ఏదో పెద్ద నేరాన్ని చేస్తున్నావన్న మాట"

అప్పటికే పోలీసులు బూత్‌ను చుట్టుముట్టారు. వారిని చూడగానే రంజని ఆగంతకున్ని చూసి "పోలీసులు నిన్నటి విధానాల్లో లేరు. ప్రతిక్షణం అలర్టుగా ఉన్నారు. నేను పంపింది హెడ్‌క్వార్టర్సుకు. అక్కడ నెట్‌లో ఉంటారు" ఒక్కో మాట ఒత్తి పలికింది.

పోలీసులు ఆగంతకుణ్ణి పట్టుకుని అతడి జేబులో ఉన్న పిస్తోలును తీసుకున్నారు. ఆగంతకుడు కిరాయికి పనిచేసే టాప్ క్రిమినల్ ఖుద్దూ. ముంబయి వాసి. ఇక్కడకి వచ్చింది ఒక దోపిడీ పనిమీద. కోటిరూపాయలకు ఆస్థి శేర్ కన్నాలాల్ అమ్ముకుని ఆడబ్బు ఇంట్లో దాచాడు. అతడు మిత్రుడు బిపిన్ ఎలాగైనా ఆ కోటి రూపాయలు దోపిడి చేద్దామని కిరాయికి ఖుద్దూని ఏర్పాటు చేశాడు. అందుకు కన్నాలాల్‌చే ఇంటికి తాళం వేయించి ఇద్దరూ కలిసి బార్‌లో తాగుతూ కోటిరూపాయలలతో ఏంచేయాలో ఆలోచన చేశారు.ఈలోగా కోటి రూపాయలు దోపిడీ చేయడానికి ఖుద్దూ తనవెనుక ఇద్దరు గూండాలతో రంగంలోకి దిగి తాను రైల్వేస్టేషన్‌వద్ద ఉన్న యస్‌టిడి బూత్‌వద్ద కాపువేసి తన సెల్ పని చేయనందున ఫోన్ ద్వారా డైరెక్షన్లు ఇవ్వసాగాడు. కోటిరూపాయలు చేతికి చిక్కాక బిపిన్‌కు ఇవ్వకుండా ముగ్గురు ఆపెద్దమొత్తంతో పారిపోవాలనుకున్నారు.ఒకవేళ బిఫిన్ ఎదురుపడితే కాల్చి చంపేద్దామని ఖుద్దూ అప్పటికే నిర్ణయానికి వచ్చాడు.

బూత్‌లో పనిచేసే రంజని కారణంగా ఒక హత్య జరగకుండా పెద్దదోపిడీకి పాల్పడ్డ ముగ్గురు నేరస్థులూ పోలీసులకు చిక్కారు. తీరా కన్నాలాల్ ఇంట్లో ఐరన్‌సేఫ్‌లు ఒక్కటీ తెరవలేక చతికిలపడి పోలీసులకు దొరికిపోయారు అక్కడున్న ఇద్దరు క్రిమినల్లు.

★



బీహార్‌లోని రాజగిరిని దర్శించే ముందు దాని ప్రాశస్త్యాన్ని క్లుప్తంగా తెలుసుకోవాలి. ఇది బౌద్ధులకు, జైనులకు, ముస్లింలకు, హిందువులకూ కూడా పవిత్ర క్షేత్రమే. హిందువులు మూడేళ్ళకొకసారి బ్రహ్మాండమైన మేళా నెలరోజులపాటు నిర్వహిస్తారు. బుద్ధుడు, మహావీరుడూ ఎన్నో చాతుర్మాస్యాలిక్కడ నిర్వహించారు. జైనుల తీర్థంకరుడు సువ్రతుని జన్మస్థలం రాజగిరి. ఇన్ని మత సాంప్రదాయాలకు కేంద్రమేకాక, దీని చరిత్ర మూడు యుగాలకు విస్తరించింది.

మూడు యుగాల చరిత్రకు మూగసాక్షి

ఇవిక్కడ చాలా వున్నాయి. ఇప్పుడు నీరు పడే ప్రదేశమంతా అరుగు నిర్మించి నీటిధారలు పెల్లుబికేచోట గోముఖాలు అమర్చారు. దీనివల్ల నీరు గోముఖాల నుంచి చిమ్ముకుంటూ వచ్చి, కిందనున్న గచ్చు చేసిన చిన్న చెరువులో పడుతున్నాయి. ఇక్కడ ఐదారు చోట్ల ఉబికివచ్చే ఈ జలధారలను సత్ ధార అంటారు. ఒక్కొక్క ధార వద్ద ఒక్కో ఋషి విగ్రహాన్ని అమర్చారు. బిచ్చగాళ్ళు కూడా తక్కువకాదు. అంతా కోలాహలంగా వుంటుందిక్కడ.

వైభారపర్వతం

ఈ ఊటల దగ్గర నుంచే వైభార పర్వతం మొదలవుతుంది. ఒక మైలు దూరం నడవాలి. ఈ కొండమీద విశేషాలు చెప్పుకుందాం.

పిప్పల గుహ

వైభార పర్వతం ఎక్కుతూంటే కొద్ది ఎత్తులో కుడి పక్కగా ఒక రాతికట్టడం ఉంది. ఇక్కడ దీనిని మచాన్ అంటారు. అంటే శతృవుల ఆగమనం గుర్తించటానికి చేసిన ఏర్పాటు. కానీ ఇదే చైనా యాత్రికులు వర్ణించిన పిప్పలగుహగా గుర్తించారు. దీనిని 6/8 మీటర్ల ఎత్తున కేవలం బండలు ఒకదానిమీదొకటి పేర్చి నిర్మించారు. అన్ని వైపుల నుంచీ లోనికి దారులు గుహల లాగున్నాయి. లోపల చిన్న చిన్న గదులున్నాయి. ఇక్కడ పురాతత్వ శాఖవారిలా సూచించారు. ఇది మొదట శతృవుల రాకను పసికట్టటానికి సైనిక శిబిరంగా వున్నా, తరువాతి కాలంలో బౌద్ధ భిక్షువులు ధ్యానం చేసుకోవటానికి ఈ చిన్న గదులు ఉపయోగపడ్డాయి.

జైన మందిరాలు

ఈ శిఖరం మీద ముందుగా దర్శనమిచ్చేది జైనమందిరం. పాలరాతితో మలచిన పార్శ్వనాథుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఇది ఇటీవలి కట్టడం. దీని తరువాత పురాతన జైనమందిర శిథిలాలు భద్రపరచారు. మధ్యలోనున్న గర్భగుడి తూర్పు ముఖంగా వుంది. దీని చుట్టూ గదులున్న జాడలు కనిపిస్తాయి. బహుశా ఇవన్నీ జైన తీర్థంకరుల మందిరాలై వుండవచ్చు. ఈ సాంప్రదాయం చాలా చోట్ల కనిపిస్తుంది. శిల్పసంపద పోయినది పోగా ఇంకా నిలచివున్నదీ అద్భుతంగా వుంటుంది. 8వ శతాబ్దపు నాటి శిల్పం కూడా వుంది. శిథిలమైన శిల్పాలు చాలా వున్నాయి. చుట్టూ వున్న గదులలో కూడా





పిప్పల గుహ

తీర్థంకరుల విగ్రహాలున్నాయి. ఈ పురాతన మందిరానికి దాపులనే మహావీరుని మందిరాన్ని ఇటీవల నిర్మించారు. తరువాత పార్శ్వనాథుని మందిరం. ఇది మసీదును పోలి వుంది. దీనినొక ముస్లిం భక్తుడు నిర్మించాడంటారు. ఇక్కడ జైన మందిర శిథిలాలకు దక్షిణ దిశగా ఒక పురాతన శివాలయమున్నది. గర్భగుడిలో, సిద్ధనాథ్, సోమనాథ్‌ల చిన్న లింగాలు ప్రతిష్ఠించి వున్నాయి. ఆలయం శిధిలమైనా గర్భగుడిని పునరుద్ధరించారు.


సప్తపర్ణ గుహలు

సప్తపర్ణి గుహలు

వైభార శిఖరం నుంచి కుడిపక్కగానున్న మెట్ల దిగువన అర్ధచంద్రాకారంగా వంపులు తిరిగిన పర్వత పార్శ్వాన ఈ గుహలున్నాయి. ఇక్కడ కొండచరియ నిటారుగా కింది లోయలోకి దిగి భయం కొల్పుతుంది. ఈ కొండచరియ వెంట పెద్ద హాలును పైకప్పుతో మలిచారు. ఇదికాక ఇప్పటికీ 6 గుహలు చెక్కుచెదరకుండా ఉన్నాయి. 7వ గుహ కూలిపోయివుండాలి. ఈ గుహలలోనే బౌద్ధాచార్యుల మొదటి చర్చాగోష్టిని అజాతశత్రువు ఆతిథ్యంలో నిర్వహించారు. దేశదేశాల నుంచి 500 మంది ఆచార్యులు 6 నెలలపాటు గోష్టి నిర్వహించి, బుద్ధుని ప్రవచనాలను సంకలనం చేయటం, అప్పటికి చోటు చేసుకున్న వివాదాస్పద ధోరణులను పరిష్కరించుకోవటం, బౌద్ధ ధర్మవ్యాప్తికి ప్రణాళికా రచన వంటివి చేశారు. గుహల లోపల అంతా చీకటిగా, గబ్బిలాల వాసనతో శతాబ్దాల నిర్లక్ష్యాన్ని కళ్ళముందు సాక్షాత్కరింపజేస్తుంది.

స్వర్ణభాండార గుహలు

రోడ్డు దిగి అరణ్యంలో కొంత దూరం వెళితే, వైభార పర్వతానికి దక్షిణ భాగాన ఈ రెండు గుహలున్నాయి. ఇక్కడ లభించిన గరుడుని మనం చూడవచ్చు. తూర్పువైపున్న గుహ వద్ద ఎన్నో జైన విగ్రహాలున్నాయి. పైభాగమంతా శిధిలమైనది. నలంద విశ్వవిద్యాలయాన్ని ధ్వంసం చేసిన భక్తియిర్ ఖిల్జీ, వీటిని గూడా ధ్వంసం చేశాడని అంటారు. ఈ గుహలలో ఒకచోట పెద్ద బండరాయి బిగించినట్లుంది. ఇది ఒక ద్వారమనీ, దీని లోపల 3 కి॥ మీ॥ వరకూ గుహ వ్యాపించి వున్నదనీ, బింబిసారుని ధనాగారం ఇక్కడే వుండేదనీ, బింబిసారుని మహారాణి ఈ ధనరాశులను గౌతమస్వామి జైనుడికి అర్పించిందనీ విశ్వాసం. అయితే అన్నీ పరిత్యంజించిన ఆ స్వామికి ఈ ధనంతో నిమిత్తం లేదు గనుక ఆ ధనాగారాన్నిలా మూసివేసి, దీని మీద ఒక మంత్రం చెక్కించాడంటారు. దాన్ని ఇంతవరకూ ఎవరూ చదవలేక పోయారట. అది చదవగలిగితే ఈ ద్వారం దానంతటదే తెరచుకుని అపార సంపద బయటపడుతుందని ప్రజల విశ్వాసం.

రణభూమి

ఇక్కడ నుంచి అరణ్యంలో తూర్పున అర కిలోమీటరు దూరంలో వుంది. రణభూమి. ఇప్పుడిక్కడ చిన్న దిబ్బ, చుట్టూ అరణ్యం తప్ప మరేమీ లేదు. ఇక్కడే భీముడు జరాసంధుని వధించాడని ప్రతీతి. జరాసంధుని కాలంలో ఈ ప్రాంతానికే గిరివ్రజమనే పేరుండేది. ఇక్కడ మట్టి దిబ్బ నిండా, తెల్లని మెత్తని మట్టివుంది. ఇక్కడి ప్రజలు ఈ మట్టిని ఒంటికి రుద్దుకుంటారు. ఇది అమితమైన బలాన్నిస్తుందని విశ్వాసం. ఇక్కడ పోరాడిన వారిద్దరూ మహాబల సంపన్నులే గదా!

మణియార్ మఠం

అరణ్యం నుంచి మళ్ళీ రోడ్డు పట్టుకుని కొంత దూరం వెళితే, రోడ్డుకు పక్కనే మణియార్ మఠముంది. దీని ప్రాముఖ్యం పురాతత్వశాఖ వారిలా వివరించారు. దీనికి మరో వాదం, ఇది బుద్ధ గయకు, రాజగిరికి మధ్యనున్న బౌద్ధ విహారమని. ఈ వృత్తాకారపు కట్టడానికి, నాలుగు దిక్కుల నుంచీ భూగర్భంలోనికి ద్వారాలున్నాయి. ఇక్కడ అలెగ్జాండర్ కన్నింగ్‌హామ్ జరిపిన తవ్వకాలలో బయల్పడిన శిల్పాలలో ఒకటి మాయాదేవి శయనించి ఉన్నట్లూ, దానిపైన బుద్ధుని మూర్తితో మలచారు. మరొకటి నిలుచుని వున్న దిగంబరమూర్తికి పైన ఏడు పడగలు విప్పుకున్న సర్పం ఆచ్ఛాదనగా నిలచి వుంది. ఇది బహుశా పార్శ్వనాథునిదై ఉంటుంది. 1905 ప్రాంతంలో ఇక్కడ బోక్లి జరిపిన తవ్వకాలలో పూలమాలలతో అలంకరించినట్లు మలచిన లింగాకారం, చతుర్భుజాలతో కిరీటధారియైన విష్ణువు, సర్పయజ్ఞోపవీతంతో గణపతి, పులిచర్మం ధరించిన శివుడు, షడ్భుజాలతో నాగుపామును ధరించి నాట్యం చేస్తున్న శిల్పాలు ముఖ్యమైనవి. వీటిలో గణపతి విగ్రహం తప్ప మిగిలినవన్నీ చాలా శిధిలావస్థలో వున్నాయి. శిల్ప సాంప్రదాయాన్ని బట్టి ఇవి గుప్తుల కాలంనాటివని నిర్ణయించారు. మహాభారతంలో రాజగృహం మణినాథుని స్థానమని భావిస్తున్నారు. ఇక్కడ లభించిన అనేక ఎర్రమట్టి సర్పాకృతులు, పడగలు, నాగనాగినుల బొమ్మలూ దీనిని బలపరుస్తాయి. ఈ మణియార్ మఠం ఒకనాటి మణినాథుని ఆలయమనీ, కాలక్రమాన అనేక మార్పులకు లోనయిందనీ భావిస్తున్నారు.


విశ్వశాంతి స్థూపం

బింబిసారుని కారాగృహం

మణియార్ మఠానికి ఒక కిలోమీటరు దూరంలో

[illegible] ఉపయోగించి ఉండవచ్చు. [illegible] విధించిన శృంఖలాలకు చిహ్నంగా, ఇన్ని వేల సంవత్సరాలుగా ఈ శిథిలాలలో ఈ సంకెలలు బందీలుగా పడివున్నాయి. స్వర్ణ సింహాసనాన్నధిష్టించిన మహారాజు, ఈ రాతిగోడల మధ్య ఇనుప సంకెళ్లతో జీవిత చరమాంకం గడపటమెంతటి హృదయవిదారకమైన ఘట్టం. అతడీ కారాగారం నుంచి తనకు భతవత్సమానుడైన బుద్ధుని దర్శించటం వింటే, షాజహాన్ చివరి రోజులలో తనను బంధించిన చోటినుంచి తనకు ప్రీతిపాత్రమైన తాజ్‌ను దర్శించటం గుర్తుకు వస్తుంది. ఇలాంటి దయనీయమైన ఘట్టమే కంసుడు తన తండ్రిని బంధించటం కూడా. ఈ దురాగతాలకూ మతానికీ సంబంధం లేదు. రాజ్యకాంక్షే పరమావధి.

మర్దకుక్షి విహారము

ఈ జీవకుని విహారాన్నే పాళి గ్రంథాలలో పేర్కొన్న మర్దకుక్షి విహారంగా భావిస్తున్నారు. మర్దకుక్షి అంటే పొట్ట మర్దన చేయటం. దీనికో కథ వుంది. బింబిసారుని భార్య తన గర్భంలో పెరుగుతున్న శివుడు పితృహంతకుడవుతాడని జ్యోతిష్కులద్వారా తెలుసుకుని, గర్భస్రావం కొరకు ఇక్కడ మర్దన చేయించుకున్నదనీ, ఈ ప్రదేశం ఆనాటి రాణివాసమనీ ఒక గాథ. ఈ కథ సంగతెలావున్నా ఆమె కుమారుడు అజాతశత్రువు పితృహంతరేడూ అయినాడు. ఇక్కడ జరిగిన మరో సంఘటన, బుద్ధుని దాయాది అయిన దేవదత్తుడు, బుద్ధునికి ప్రత్యర్థిగా ఉండేవాడట. ప్రచండంగా విస్తరిస్తున్న బుద్ధుని కీర్తిని సహించలేక, ఆయనను హతమార్చటానికి దేవదత్తుడు ఒక బండరాయిని బుద్ధుడి మీదికి విసిరాడట. అది గురి తప్పి కిందపడి ముక్కలైనదటగాని దానిలో ఒక ముక్క బుద్ధునికి తగిలి గాయమైనదట. ఆయననీ విహారానికి తీసుకువచ్చి జీవకునితో చికిత్స చేయించారట.

విశ్వశాంతి స్థూపం

చాలామందికి ఇప్పుడు రాజగిరిలో ప్రధాన ఆకర్షణ ఇదే. ఇటీవల జపాన్‌లోని బౌద్ధ సంఘంవారు, ఇక్కడ రత్నగిరి పర్వతం మీద ఒక స్థూపం నిర్మించి విశ్వశాంతి స్థూపం అని నామకరణం చేశారు. పర్వత శిఖరంపైనున్న ఈ స్థూపం చేరుకోవటానికి ఒక రోప్‌వే ఏర్పాటు చేశారు. చాలా ఎత్తునున్న ఈ శిఖరం మీదికి ఆకాశయానం అంటే ఇక్కడకు వచ్చే పర్యాటకులకు మంచి వినోదం. ఇక్కడ కుర్చీలో కూర్చుంటే గాలిలో తేలిపోతూ, సరాసరి పర్వతం మీది స్థూపం చేరుకోవచ్చు. పర్వత చరియకు సమాంతరంగా ఏటవాలుగా వేసిన ఈ రోప్‌వే, దానికి తగిలించిన కుర్చీలు, పైకి చూచినకొద్దీ వింతగా వుంటాయి.



విశ్వశాంతి స్థూపం

రథచక్రాలు

గయ రోడ్డు వెంట కొద్ది దూరం వెళ్తే కింద అంతా కొండరాయి చుట్టూ కంచె వేసి వుంది. ఈ రాతి తలం మీద పాదాల గుర్తులు మోకాలు నొక్కిపట్టినట్లున్న గుర్తులు, రథచక్రం దిగబడినట్లు గుర్తులున్నాయి ఇక్కడి కథనం భీముని రథం ఇక్కడ దిగబడితే ఆయన రథాన్ని ఆ రథచక్రాన్ని పైకి లేపాడని, ఇక్కడ పురాతత్వశాఖ వారి వివరణ ఇలా ఉంది. ఇప్పటికే చాలా తవ్వకాలను గురించి చెప్పుకున్నాము. ఇంకా తవ్వకాలు సాగుతూనే వుంటాయి. భారతదేశం తన ప్రాచీన వైభావాన్ని ఇలా తళుక్కున మెరిపిస్తూనే వుంటుంది.

గృద్ధకూట శిఖరం

ఇది బుద్ధ దేవునికి ప్రీతిపాత్రమైన ప్రదేశం. ఇక్కడ ఆనాటి ప్రకృతి సౌందర్యానికి ముగ్ధుడై ఇక్కడి ప్రదేశాలను ఆయన పేరు పేరునా మెచ్చుకున్నాడట. ఇది ఈచ్ఛతాగిరి మీద ఉంది. ఇక్కడినుంచే ఆ పూర్ణపురుషుని ప్రవచన ప్రకంపనలు దేశదేశాలను ప్రభావితం చేశాయి. బుద్ధుని మహా పరినిర్వాణం తరువాత అజాతశత్రువు బుద్ధుని అస్థికలు తెచ్చి ఇక్కడొక స్థూపం నిర్మించాడట. ఈ శిఖరం మీద సహజంగా ఏర్పడిన రెండు గుహలున్నాయి. వీటికి మెట్లు ఏర్పాటు చేశారు. ఇక్కడెన్నో ఎర్రమట్టి బొమ్మలు, బుద్ధునికి పూర్వపు 7 అవతారాలకు చెందినవి, మైత్రేయుని ప్రతిమలు లభించాయి. ఈ గుహల బయట గోడల శిథిలాలెన్నో వున్నాయి. ఒక్కప్పుడిక్కడెన్నో కట్టడాలుండి వుండాలి. ఇవన్నీ బౌద్ధ మందిరాలే. ఇది బుద్ధునికి ప్రీతిపాత్రమైన స్థానం కనుక, బుద్ధుని తరువాత కూడా దీనిని పవిత్రంగా భావించి నిర్మాణాలు సాగాయి. ఇక్కడ లభించిన అనేక శిల్పాలు నలంద మ్యూజియంలో వున్నాయి. ఈచ్ఛతాగిరి, రత్నగిరి పర్వతాల మీద తరువాతి కాలంలో నిర్మించిన అనేక జైనమందిరాలున్నాయి.

ఈ లోయ చరిత్రకందని కాలం నుంచీ ఎన్నెన్ని వైభవాలూ, పతనాల పరంపరతో వినీలాకాశంలో విద్యుల్లతలు విరజిమ్మి, భారతీయ జీవన విధానాన్ని ప్రభావితం చేసిన ఎన్నెన్ని ఆధ్యాత్మిక ప్రభంజనాలకు పట్టుకొమ్మై నిలచిందో! అనంతమైన కాలప్రవాహంలో శతాబ్దాలపాటు ఉత్తమ సంస్కృతికి నిలయమై విలసిల్లిన పుణ్యభూమి. తిరుగు ప్రయాణంలో ఊటుదాటి వస్తోంటే, ఈ నగర ప్రాకార శిథిలాలు కొండల మీదగా కదలిపోతూ పర్వతాలనెక్కుతూ, లోయనికి దిగుతూ, ఒకనాటి ప్రాభవానికి రక్షణగా నిలిచామన్న దర్పంతో ఆ స్వర్ణయుగపు చిహ్నాలుగా మనకు వీడ్కోలు పలుకుతాయి. మూడు యుగాల చరిత్రతో, మహాద్భుత గాథలతో పెనవేసుకున్న పౌరాణిక చారిత్రక, ఆధ్యాత్మిక సంగమం రాజగిరి.

★



కవిత్వమ్

ఒక పూట బాపు దౌన్నతో

- వడ్లకొండ భాస్కర్

పెద్దోడా! ఈ పిలుపు మాబాపుదే.
ఏమిటన్నట్టు ఎన్కకు తిరిగితే
ఎప్పుడూ ఏడ్వని బాపు కండ్లల్లో కన్నీటి సుడులు.
బద్దలయ్యే అగ్ని పర్వతం లాగా.
నన్ను చూడగానే లావా లాగా ఉబికిన కన్నీరు. బాపెందుకు బావురుమంటుండో
తెలియక కాదు
నేనేడిస్తే మాబాపు భరించలేడని కంటనీరును
బలవంతంగా దిగమింగుకుని నా కెప్పుడూ మాబాపు
చెప్పే ధైర్యవచనాలనే ఆయనకు చెపుతున్నా
ఇంటికి పెద్ద కొడుకును చేదోడువాదోడుగా ఉండాల్సినోన్ని
నన్ను ఉద్యమ బాటకు పంపినపుడేడ్వని బాపు
ఎందుకేడుస్తున్నాడో ఆయన మాటల్లోనే చెపుతా....

★★★

అందరికీ దండాలు
నేను రైతును రైతురాజును

గతమైపోతున్న చరిత్రకు తార్కాణాన్ని
పేరుకు రాజునే నాదంతా సమస్యల బూజే
కుంకుమ రాశోలే దుక్కిదున్ని
విత్తనాల కోసం మండలాఫీసుల
సుట్టు తిరిగితిని విత్తనాలెమోకాని
వీపులు మాత్రం పగిలాయి.

★★★

తిరిగి తిరిగి తెచ్చిన విత్తులు
నాటి ఎరువు కోసం ఎదురైన షాపులకు
పోయి చివరికి కాళ్ళు రెక్కలిరగొట్టి
తలకాయలు పలగొట్టి తలా ఒక బస్తా ఇచ్చిరి ఎరువు.
ఎరువులేసి నీరుపెడతామంటే కరెంటు లేక పాయే
బిడ్డకు ముద్ద దిగక "సరం" పడితే
తల్లడిల్లే తల్లి లాగా సుక్క సుక్క
నీటిని మొక్క మొక్కకు తడిపితిని

★★★

రాత్రి పూట కరెంటుతో పాముకాటు, కరెంటు షాకు,
ఎలుగుబంట్లు, అడవిపందుల దాడులను
ఎదుర్కొని పంట కాపాడుకుంటిని కరెంటు
సక్కగ రాక కారుకు రెండు సార్లు మోటరు,
ఒకసారి స్టాటరు కాలి పాయే

★★★

ఇంకిన నా రక్తం చెమటై, ఒడిసిన నా చెమట
వరిగింజై కండ్లల్ల ఊపిరి నిలిపిన చేను.
అంతలోనే అప్పులోల్లు యాదిలో
పంటకోద్దామని కళ్ళంచెక్కి పెండలికితే
మందమీద తోడేలు పడి తిన్నట్టు
అర్ధరాత్రి బందిపోటులా వచ్చిన
వడగండ్లవాన నాకు కడగండ్లు మిగిల్చింది.

★★★

గొడ్లగడ్డి కోసం గోసపడుతూ
ఉన్న వరి కోసి ఒక్కోగింజను ఓపికతో
ఏరి అరుగాల కష్టార్జితాన్ని బీటుకు (మార్కెట్) తెస్తే
మద్దతు ధరకోసం మళ్ళీ కొట్లాటే
ఎవని ఉత్పత్తులకు వాడే ధర
నిర్ణయిస్తే రైతు రాజులమయిన
మా చెమట ప్రతిరూపానికి ఇంకెవడో
ప్రతిఫలం నిర్ణయిస్తాడట ఇదెక్కడి అన్యాయమన్న
ఆర్మూర్ రైతులను అడ్డంగా కాల్చి చంపారు.

★★★

బిడ్డా! చివరిగా ఒక్కమాట
"ఎద్దు ఏడ్చిన చోట ఎవుసం సాగదు.
రైతు ఏడ్చిన చోట రాజ్యం నిలవదు"
కన్నబిడ్డలెక్క సూసుకున్న పంటను
కంటనీరు దిగమింగుకుంటు
కాల బెట్టుకుంటున్న అని నాగరాజు అంటే.
"నే సచ్చిపోతానురా మల్లారెడ్డి నా బిడ్డలు పయిలంరా"
అంటే నేతలు, పాలకులు దౌలతాబాదుకు
ఔరంగాబాద్‌కు దౌడు తీశింద్రు

★★★

నువ్వు సూడనిదేముందిరా పెద్దోడా!
ఒక్క ఊరూ ఒక్కపల్లె కాదు
స్టేషన్‌ఘన్‌పూర్, అర్మూరు, దౌలతాబాద్, ఔరంగాబాద్
పేరేదైనా ఊరేదైనా రైతులకు జరుగుతున్న
అన్యాయాలకు, రైతులను దోచుకుంటున్న
సంఘటనలకు సజీవ సాక్ష్యాలు.

★★★

పెద్దోడా! దీన్ని దేవుడి పాలన అన్నరు నిజమే
దేవుడెప్పుడు ఎవర్నీ సమానంగా సూడడు
బలిసినోన్ని తెగబలిపిస్తడు
పేదోన్ని నిరుపేదను చేస్తడు
ఈ దేవుని పేరుతో పాలన చేస్తున్న
పిశాచాలు రైతును అలాగే చేస్తున్నాయి.

★

కూల్‌కూల్‌గా...

బయటికెళితే టోపీ

ఎండాకాలంలో తరచూ కనిపించేవి టోపీలు. కచ్చితంగా ఎండాకాలంలోనే కాదు... టోపీలు కాలాతీతంగా కనిపిస్తుంటాయి. రాజకీయ నాయకుల తలపైన, పోలీసు అధికారులు, సైన్యాధికారులు, సిపాయిలు, క్రీడాకారులు, సినీ నటులు... ఇలా చాలా స్థాయిల్లో చాలా రకాల టోపీలు దర్శనమిస్తుంటాయి. కానీ చాలామంది మటుకు టోపీలను ఎండదెబ్బ నుండి కాపాడుకోడానికే వాడతారు. అదీ ఈ మధ్యే!

- డా॥ విజయ్



టోపీల కథ చాలా పురాతనమైనదే. ఎంత పురాతనమైనదో చెప్పడం కష్టం. ఎప్పుడు ఏ ఆదిమానవుడు ఏ చర్మాన్ని తలపైకి లాక్కున్నాడో, ఏ ఆకులను నెత్తిపైన పెట్టుకుని ఎండ, గాలి, వాన నుండి తప్పించుకునే ప్రయత్నం చేశాడో తెలీదు. కానీ తలకి ఏదో ఒక రక్షణ అవసరమన్న ఆలోచన ఆరోజుల్లోనే అంకురించి ఉండాలి.

చాలా పరికరాలూ, ఉపకరణాల్లాగే, గ్రీకు, ఈజిప్షియన్ల కాలం నుండీ టోపీలు (అప్పట్లో వీటిని అలా పిలిచేవారు కాదేమో) లేదా శిరోరక్షకాలూ వాడకంలో వుండేవి. గ్రీకులు 'పెటాసస్' అనే టోపీలాంటి దాన్ని వాడేవాళ్లని తెలుస్తోంది. ఈ పెటాసస్‌కి 'అంచు' కూడా వుండేది. అంతకు ముందు టోపీలు కేవలం తలపై బోర్లించే డిప్పల్లా వుండేవి.

ఇంకొన్ని నాగరికతల్లో తల 'పాగా' కూడా వుండేది. ఇప్పటికీ చాలా దేశాల్లో 'పాగా' వాడకంలో వుంది. పురాణాల్లోనూ, చరిత్రలోనూ రాజులు కిరీటాలు వాడేవారని, సైనికులు శిరస్త్రాణాలు వాడేవారని తెలుసు. బహుశా వాటి రూపాంతరమే టోపీలు కాబోలు. కిరీటాలు ధరించిన వ్యక్తి స్థాయిని, హోదాను, దర్పాన్ని తెలిపేవి. అందుకోసమే, అవి శిరోభారమైనా సరే, వాటిని వాడటం మానేవారు కాదు. ఇక సైనికుల శిరస్త్రాణాల ఉపయోగం అచ్చంగా రక్షణే.

పద్నాలుగు, పదిహేనవ శతాబ్దాలలో యూరప్‌లో టోపీలు అందరూ వాడే విధంగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఎత్తైన టోపీలు ఆనాటి 'పెద్దమనుషుల' (జెంటిల్మన్)కు శిరోధార్యమే! మర్యాదపూర్వకంగా టోపీ తీసి ఎదుటివారిని పలకరించడం కూడా అప్పటినుండి వస్తున్న ఆచారమే.. క్రమక్రమంగా టోపీల అలవాటు స్త్రీలకూ పాకింది. స్త్రీల టోపీల అంచునుండి పల్చటి తెరకూడా వేళ్లాడుతూ ఉండేది. అంటే ముసుగులాగా అన్నమాట.

పద్దెనిమిదవ శతాబ్దిలో టోపీల విస్తృతి పెరిగిపోయి, అనేక రూపాలలో వ్యాప్తి చెందాయి.

రక్షణగా ప్రారంభమైన టోపీలు హోదా చిహ్నాలుగానూ, యూనిఫాంగానూ కళారూపంగానూ మార్పు చెందాయి. ఇరవయ్యవ శతాబ్దంలో టోపీ ధారణం ఒక మర్యాద స్థాయికి ఎదిగింది. టోపీ, చేతి తొడుగులు (గ్లవ్స్) లేకుండా ఇంటి బయట అడుగుపెట్టేవారు కాదు. అయితే ఆ అలవాటు సంఘంలో కాస్త మంచి హోదా వున్నవాళ్లకే వుండేది. ఇక శ్రామికులు ఎక్కడివారైనా ఎండ నుండి కాపాడుకోడానికి టోపీలు ఖచ్చితంగా వుండి తీరాల్సిందే. తూర్పు ఆసియా ప్రాంతాల్లో రైతులు, అటు మెక్సికో ప్రాంతీయులు టోపీలు ధరించడంలో అగ్రగణ్యులు.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఫ్యాషన్ మారిపోయింది. యువతీయువకులు తమ పనులకు ఆటంకం లేని విధంగా కొత్త తరహా టోపీలు ధరించడం ప్రారంభించారు. ప్రస్తుతం అరవైకి పైగా టోపీలు/టోపీల వంటి అలంకరణలు వున్నాయి.

ఇప్పుడు మన ప్రాంతాల్లో వెడల్పాటి అంచున్న టోపీలు (హ్యాట్‌లు) వాడడం లేదు. ఇప్పుడున్నవన్నీ క్యాప్‌లే. కొంతమంది కుర్రాళ్లు క్యాప్‌ని వెనక్కి (ముఖానికి నీడనివ్వాల్సిన అంచుని తల వెనక్కి) పెట్టుకుంటున్నారు. అదో తిక్కఫ్యాషనైనా అసలు కావలసిన రక్షణ లభించదు.

ఎండల్లో తిరిగేవాళ్లు (గొడుగులేని పక్షంలో) టోపీ ధరించడం మంచిది. టోపీలు తేలికగా వుండాలి. ఉతికే వీలుండాలి. తరచూ వాటిని వుతకాలి (నుదుటి చెమట వాటిని త్వరగా పాడు చేస్తుంది).

వెడల్పు అంచు టోపీ చుట్టూ వుంటే తల, మెడ కూడా నీడతో వుంటాయి.

ఎండలో బయటికి వెళ్లేప్పుడు టోపీ మర్చిపోకండి. టోపీ తీసిన తరువాత దాన్ని ఎక్కడోపెట్టి మర్చిపోకండి!

ఇంట్లో వుంటే కూలర్

పారిశ్రామిక విప్లవం తరువాత యంత్రశక్తితో నడిచే ఫ్యాన్లు రంగంలోకి వచ్చాయి. సీలింగ్ ఫ్యాన్ల నుండి బుల్లి హ్యాండ్ ఫ్యాన్ల వరకు పంఖాలు పుంఖానుపుంఖాలుగా పుట్టుకొచ్చాయి. 'ఒట్టి గాలి వీస్తే విషయమేముంది. అది చల్లగా లేకపోతే' అనుకున్నారు కాబోలు. ఎయిర్ కూలర్లు తయారయ్యాయి.



ఈ రోజుల్లో మనకు ఫ్యాన్‌లు, ఏసీలు వచ్చాయి కానీ ముందు విసనకర్రలే వేసవిలో మంచి జోడీలు. టోపీల్లాగే విసనకర్రలు కూడా వేలాది సంవత్సరాల క్రితం నుండి వాడుకలో ఉన్నాయి. పైగా అవి అటు అలంకరణ వస్తువులుగానూ, హోదాని తెలిపేదిగానూ వుండేది.

ఈ చేతి విసనకర్రలు ఎన్నో రకాల వస్తువులతో చేయబడేవి. కానీ తొలిరోజుల్లో ఆకులతో ప్రత్యేకంగా తాటి ఆకులతో చేయబడేవి. అటువంటివి ఇంకా వాడుకలో వున్నాయి. ఈజిప్టులో ఉష్ట్రపక్షి ఈకలతో చేసిన వింజామరలు వుండేవి. మన ప్రాచీనులు, రాజులు నెమలి ఈకలతో చేసిన విసనకర్రలు వాడేవారు.

విద్యుత్తు లేని కాలంలో గాలిని 'కదిల్చి' చెమటను ఆరబెట్టడానికి విసనకర్రలు వాడేవారు. బ్రిటీషు వారు మన దేశంలో మకాం వేసినపుడు చూరు పైనుండి వేలాడదీసిన వస్త్రాలను లాగుతూ గాలి వీయించే ఏర్పాటు చేసుకునేవారు. అలా లాగటానికి ప్రత్యేకంగా ఒకరుండేవారు కూడా. నిజానికి ఈ పంఖాలు 19వ శతాబ్దిలో మధ్య ప్రాచ్య దేశాల్లో ఆవిర్భవించాయి.

పారిశ్రామిక విప్లవం తరువాత యంత్రశక్తితో నడిచే ఫ్యాన్లు రంగంలోకి వచ్చాయి. సీలింగ్ ఫ్యాన్ల నుండి బుల్లి హ్యాండ్ ఫ్యాన్ల వరకు పంఖాలు పుంఖానుపుంఖాలుగా పుట్టుకొచ్చాయి. 'ఒట్టి గాలి వీస్తే విషయమేముంది. అది చల్లగా లేకపోతే' అనుకున్నారు కాబోలు. ఎయిర్ కూలర్లు తయారయ్యాయి.

వట్టి వేళ్లను కిటికీల బయట వేలాడదీసి, వాటిని తడిపితే కొంతసేపు చల్లగా ఉంటుందన్న విషయం తెలుసు. ఆ వేళ్ల చాపలు ఆరిపోతుంటే ప్రతిసారీ తడపడం ఇబ్బంది అని గ్రహించి, ఆ ఇబ్బంది నుండి బయట పడడానికి ఎయిర్ కూలర్లు ఆవిర్భవించాయని అంటారు.

ఎయిర్ కూలర్లు బలవంతంగా నీటిని ఆవిరి చేసి, గాలిని చల్లబరుస్తాయి. ఫ్యాన్ వెనక తడిచిన ప్యాడ్‌లనుండి నీటి ఆవిరిని ముందువైపు నుండి బయటకు నెడతాయి. అందువల్ల గాలి చల్లగా వస్తుంది. కానీ ఎయిర్ కూలర్లు వాడే గదిలో గాలి ప్రసరణ సమృద్ధిగా వుండాలి. ఎయిర్ కండిషనర్లు వాడే గదిలాగా అన్ని తలుపులూ, కిటికీలు మూసి ఉండకూడదు. అందుకే గది బయట ఎయిర్ కూలర్ ఉంచి, తలుపులు కూడా తీసి వుంచితే, గాలి ప్రసరణ బాగా జరిగి చల్లదనం బావుంటుంది. చాలామంది తలుపులన్నీ మూసేసి కూలర్లు వాడతారు. దాంతో గదిలో హ్యూమిడిటీ (గాలిలో తేమ) పెరిగిపోయి చెమట ఆరక, చర్మం నూనెగారిపోతుంది. పైగా అధిక తేమ వల్ల శ్వాస సంబంధమైన సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదముంది.

ఎయిర్ కూలింగ్‌లో సమస్యలు లేకుండా, సమర్ధవంతంగా చల్లదనాన్ని ఇచ్చేది ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థ. ప్రాచీన రోమ్‌లో సంపన్నులు తమ గృహాల్లో, గోడల్లో నీటి గొట్టాలు అమర్చి వాటి ద్వారా నీటి ప్రసరణ వ్యవస్థను ఏర్పాటు చేసుకునే వారు. అలా ఆ గృహాలు చల్లబడేవి. ఆధునిక ఏసీ వ్యవస్థ పంతొమ్మిదవ శతాబ్దిలో పుట్టిందనే చెప్పాలి. విల్లిస్ కారియర్ అనే అతను 1902లో తొలి ఎలక్ట్రికల్ ఎయిర్ కండిషన్ వ్యవస్థను ఉపయోగించాడు.



గాలిని చల్లబరిచే ప్రయత్నాలు ఎప్పటినుండో జరుగుతున్నాయి. రెండవ దశాబ్దంలో డింగ్ హువాన్ అనే చైనీయుడు ఎయిర్ కండిషనింగ్‌కి ఒక ఫ్యాన్ కనిపెట్టాడు. ఆ రోజుల్లోనే చైనీయులు (చక్రవర్తులు) ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థను వాడేవారట.

మధ్య యుగంలో పర్షియా దేశంలో ఇళ్లకు గాలి గోపురాలుండేవి. ఎత్తైన గోపురాల ద్వారా గాలి గృహాల లోపలికి, బయటికి వస్తూ వెళ్తూ గృహాలను చల్లబరిచేది. అదే కాలంలో ఈజిప్టులో వెంటిలేటర్లు కనిపెట్టారు.

ఆధునిక కాలంలో త్వరగా ఆవిరయ్యే వాయువులను ఉపయోగించి గాలిని చల్లబరచడం ప్రారంభించారు. అదే సూత్రంతో రిఫ్రిజిరేటర్లూ పని చేస్తాయి. వేడి ఎక్కువగా ఉండే మనదేశం లాంటి దేశాల్లో ఎయిర్ కండిషనర్లు గాలిని చల్లబరిస్తే, శీతల దేశాల్లో హీటర్లు గాలిని వెచ్చబరుస్తాయి.

ఎండాకాలంలో మనల్ని మనం సౌకర్యవంతంగా వుంచుకోడానికి ఎన్ని తంటాలు పడాల్సి వస్తుందో కదా!



★

తెలుసా!

ఆహారాన్ని కడిగి తినే రేకూన్



రేకూన్‌లనే జంతువులు తమ ఆహారాన్ని కడిగి మాత్రమే తింటాయని చాలా మంది నమ్ముతారు. దీన్లో కొంత నిజం ఉంది. రేకూన్లు తమ ఆహారాన్ని కడిగి తింటాయి. సమీపంలోని నీరు లేకపోతే రేకూన్లు ఆహారాన్ని ముట్టుకోవని కూడా కొన్ని సందర్భాలలో రుజువైంది. అలాగే తమకు ఇష్టం లేనప్పటికీ కొన్ని రేకూన్లు సమీపంలో నీరు లేనప్పుడు ఆహారాన్ని కడగకుండా తిన్న సందర్భాలూ ఉన్నాయి. అయితే రేకూన్లు ఆహారాన్ని బురద నీళ్ళలో కూడా కడిగి తింటుండడాన్ని బట్టి అవి ఆహారాన్ని శుభ్రం చేసుకోవడానికి కడుగుతున్నాయనేది అసత్యం. దీనిని బట్టి రేకూన్లు ఆహారాన్ని నీటిలో కడగటం వల్ల దానికి అదనపు రుచి ఏదైనా వస్తుందోమోనని భావిస్తున్నారు. ఇవి దక్షిణ కెనడా నుండి పనామా వరకూ ఎక్కువగా కన్పిపిస్తాయి. 65 నుండి 90 సెం.మీ. పొడవుంటాయి. 1 కిలో నుండి 11 కిలోల బరువు వరకూ తూగుతాయి. సాధారణంగా ఇవి బూడిద, గోధుమ రంగులలో కన్పిస్తాయి. వీటి తోక 25 సెంమీ పొడవుంటుంది. కళ్ళ చుట్టూ నల్లని చారికలుంటాయి. వీటి ముందు కాళ్ళు చేతులలాగే ఉపయోగపడతాయి. నీరు, చెట్లు, గుహలు ఎక్కువగా వున్న ప్రాంతాలలో ఇవి నివసిస్తాయి. ఇవి ఆహారాన్ని రాత్రిపూట వేటాడతాయి. వీటి ముఖ్య ఆహారం చేపలు, నత్తలు, కప్పలు. అంతేకాదు! చిన్న చిన్న గింజలు, పళ్ళు కూడా ఇష్టంగా తింటాయి.

మొట్టమొదటి పోస్టు బాక్సు

ప్రపంచంలో కెల్లా మొట్ట మొదటి పోస్ట్ బాక్సు ఒక బూటు అంటే నమ్మశక్యం కావడం లేదు కదూ! కానీ ఇది నిజం. దాని కథ కమామీషు తెలుసుకుందాం. 1,500 సంవత్సరంలో పోర్చుగీసు నావికుడు బార్డోలోము దియాస్ సముద్ర ప్రయాణం చేస్తూ గాలివానల్లో చిక్కుకుని దక్షిణాఫ్రికా తీరంలో మరణించాడు. ఆయనతో బాటు ప్రయాణం చేస్తున్న వారందరి నావల్లో ఒకే ఒకటి సురక్షితంగా మిగిలింది. ఆయనతో బాటు ప్రయాణం చేస్తున్న వారందరి నావల్లో ఒకే ఒకటి సురక్షితంగా మిగిలింది. ఆ నావ కెప్టెన్ మాత్రం ముందుకు ప్రయాణించడానికే నిర్ణయించుకున్నాడు. అయితే ఈ క్రమంలో తనకేదైనా ప్రమాదం జరిగితే... అంతకు ముందు జరిగిన ప్రమాదం గూర్చి పోర్చుగల్‌కు తెలియజేయడానికి వీలుపడదు. కనుక దానికి ఒక మార్గాన్ని అన్వేషించాలనుకున్నాడు. బార్డోలోము చనిపోవడం గూర్చి పూర్తి వివరాలు వ్రాసి ఒక పాత బూటులో పెట్టి తీర సమీపంలో వున్న ఒక చెట్టుకు వేలాడదీశారు. ఒక సంవత్సరం తరువాత మరో పోర్చుగీసు నావికుడు జావోడానోవా ఈ ఉత్తరాన్ని కనుగొన్నాడు. అతను దీనిని ప్రచారంలోకి తీసుకువచ్చాడు. దాంతో ఈ మార్గంలో ఇండియాకు ఇంకా ఇతర ప్రాంతాలకు ప్రయాణించే వారంతా ఈ బూటును ఉత్తరాల పెట్టెగా వాడుకుంటుండే వారు. ప్రపంచం మొత్తం మీద మొట్ట మొదటి పోస్ట్ బాక్సు ఇదే! ఈ బూటు ఆ తరువాత చాలా సంవత్సరాలు ఇలాగే కొనసాగింది. ఇది పాడయిపోయిన వెంటనే దాని స్థానంలో మరో బూటు వేలాడదీసిన చెట్టు ఇప్పటికీ దక్షిణాఫ్రికాలోని మాసెల్ సమీపంలో సముద్ర తీరంలో వుంది. ఈ వృక్ష శాఖల కింద ఇప్పుడు కాంక్రీటుతో తయారుచేసిన పోస్టుబాక్సు ఉంది. అయితే అది మొట్ట మొదటి పోస్ట్ బాక్సైనా పోర్చుగీసు బూటు ఆకారంలో ఉంటుంది.

అద్భుత మ్యూజియం

పూనాలోని రాజా ఖేల్కర్ మ్యూజియం ఒకే వ్యక్తి సేకరించిన వస్తువులతో ఏర్పాటు చేసిన మ్యూజియాలలో భారతదేశంలో కెల్లా అతి పెద్దది. ఈ మ్యూజియంలో ఇనుము, రాగి, వెండి లోహాలతో వివిధ ఆకృతులలో మలచబడిన 400కు పైగా పోక కత్తెరలున్నాయి. అంతేకాక మ్యూజియంలో మొత్తం 20, 000 పైగా వస్తువులున్నాయి. కవి, రచయిత కళాభిమాని డాక్టర్ ఖేల్కర్ ఒక్కడే ఈ వస్తువులన్నీ సేకరించారు. తన కుమారుడు రాజా ఖేల్కర్ చనిపోవడంతో డాక్టర్ ఖేల్కర్ తన కళ్ళ జోళ్ళ షాపును మూసివేసి భార్య కమలాబాయితో భారతదేశమంతా పర్యటించారు. దేవాలయాలు, చారిత్రక ప్రదేశాలు, ప్రాచీన ప్రాముఖ్యత వున్న గ్రామాలు సందర్శించి వివిధ ఆకృతులలో వున్న అరుదైన దీపాలను, పోక కత్తెరలను, ఇతర గృహ సామాగ్రిని సేకరించారు. తాను సేకరించిన ఈ వస్తువులతో ఆయన తన కుమారుని పేరుమీద ఈ మ్యూజియాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో అద్భుతంగా మలచబడిన చెక్కతలుపులు, కిటికీలు, టెర్రకోట మట్టితో తయారైన కళాఖండాలు, వస్త్రాలు, పూజా సామాగ్రి, లోహ పరికరాలు, వంట సామాగ్రి, గాజు పెయింటింగ్‌లు, సంగీత సాధనాలు, దువ్వెనలు, పాదరక్షలు, ఇంకా అనేక ఇతర సాధనాలు ఉన్నాయి. ఇవన్నీ పోగు చేయడానికి ఆయనకు 50 సంవత్సరాలు పట్టింది.





వావ్... ఎన్ని రంగులో!

ఏంటి మతిపోతోందా! ఇన్ని రంగుల సీతాకోకచిలుకలను ఒక్కచోట చూస్తోంటే!! నిజంగా ప్రకృతి భలే విచిత్రమైనది సుమా! తనలో ఎన్ని అందాలను, అద్భుతాలను దాచుకుందో కదా. అయినా ప్రకృతి అందాలకు దాసోహం కానిదెవ్వరు చెప్పండి. ఏదేమైనా ఈ ఆదివారం పూట మనకు ఇంతటి మహత్తర భాగ్యాన్ని కలిగించిన ఫొటోగ్రాఫర్లకు మదిలోనే ధన్యవాదాలు చెప్పేద్దాం. ఏమంటారు?!

దొంగ త్యాగం

- చూటీ

జరిగినకథ:

రాజుగారి కుమారుడు, మంత్రిగారి కుమారుడు, వ్యాపారి కొడుకు మంచి స్నేహితులు. వారికి చదువు అస్సలు అబ్బలేదు. పైగా ఎటువంటి పనీ నేర్చుకోవాలనుకునేవారుకాదు. ఈ విషయం తెల్సిన రాజు, మంత్రి, వ్యాపారి ...పిల్లలను పిలిపిస్తారు. మార్గం మార్చుకోమంటారు. కాని పక్షంలో ఇంట్లోంచి పంపేస్తానంటాడు వ్యాపారి. కన్నవారే అవమానించాక ఇంట్లోంచి వెళ్లి ఎలాగైనా డబ్బు సంపాదించాలనుకుంటారు ముగ్గురూ. దూరాన వున్న పర్వతశిఖరాన విలువైన వజ్రాలు, మణులు వున్నాయని చెప్పకోవడం విన్నానంటాడు వ్యాపారి కొడుకు. ముగ్గురూ కష్టపడి అక్కడికి చేరుకుంటారు. వజ్రాలు సంపాదిస్తారు. అయితే దారిదొంగల విషయం గుర్తొచ్చి వాటిని మింగేస్తారు. అయితే దారిలో వారికి ఓ దొంగ పరిచయమౌతాడు. నలుగురూ కలిసి ఓ గ్రామంలో వెళు తుండగా.... వారి దగ్గర వజ్రాలున్నాయని గ్రామ పెద్ద పెంపుడు చిలుక చెప్తుంది. ఆ తర్వాత....

గ్రామ పెద్ద ఎలాగైనా వాటిని సొంతం చేసుకోవాలనుకుంటాడు. "నా చిలుక ఎన్నడూ అబద్ధం చెప్పదు. వారి దగ్గర నిజంగానే వజ్రాలు వుండే వుంటాయి" అనుకుంటాడు. వెంటనే వారిని పిలిపిస్తాడు. తన మనుషులతో వారి దగ్గర సోదా చేయిస్తాడు. కనిపించవు. అయినా అనుమానం చావక... బట్టలన్నీ తొలగించి మరీ చూస్తాడు. అప్పడు కూడా కనిపించవు.

"నా చిలుక ఎప్పడూ నిజమే చెప్తుంది. వజ్రాలు ఎక్కడా కనిపించకపోయినా అవి మీ దగ్గరే వుండి వుంటాయి. బహుశా మీరు వాటిని మింగేశారేమో!" అంటాడు అనుమానాస్పదంగా.

మిత్రులంతా మౌనంగా వుంటారే తప్ప నోరు విప్పి మాట్లాడరు.

"నాకు తెల్సు ఏం చేయాలో. రేపు ఉదయం మీ పొట్టలు కోసి చూస్తాను. అప్పడు దొరుకుతాయిగా" అంటాడు కోపంగా.

పైగా వారిని ఒక గదిలో పెట్టి బంధిస్తాడు. ఆ గదికి తాళం కూడా వేసేస్తాడు. నలుగురికీ నిద్ర పట్టదు. అంతా భయపడుతుంటారు. తెల్లారితేగానీ ఏం జరుగుతుందో తెలీని పరిస్థితి. అలా కళ్లు తెరుచుకుని చూస్తుండిపోతారు.

వారిలో దొంగ ఇలా ఆలోచిస్తుంటాడు. "నా పొట్టలో ఎటువంటి వజ్రం లేదు. ఒకవేళ గ్రామ పెద్దను మొట్టమొదట నా పొట్ట కోయమని అడిగాననుకో. అతనికి ఏమీ కనిపించదు. అప్పడతను మిగతా నలుగురి దగ్గర కూడా వజ్రాలు వుండవనుకుంటాడు. వారిని వెళ్లిపోవడానికి అనుమతిస్తాడు. ఒకవేళ నేను చనిపోయినా ... ముగ్గురు యువకులనూ కాపాడినవాడినౌతాను. నేను దొంగనని తెలియక వారు నాకు దారి పొడవునా ఎంతో మర్యాద ఇచ్చారు. వారి దగ్గర వున్నది పెట్టారు. స్నేహాన్ని పంచారు. దొంగనైన నేను చనిపోవడం వల్ల వచ్చే నష్టమేమీ లేదుకదా" అనుకుంటాడు.

మరునాటి ఉదయాన్నే గ్రామ పెద్ద వీరి గదికి వస్తాడు. పొట్ట కోయడానికి కావాల్సిన సామాగ్రి అంతా తెచ్చుకుంటాడు.

అతణ్ణి చూడగానే ముగ్గురు స్నేహితులూ భయంతో వణికిపోతారు. దొంగ పరిస్థితి కూడా దాదాపు అదే. వెంటనే గ్రామ పెద్ద కాళ్లమీద పడి

"మిమ్మల్ని నేను ఒక కోరిక కోరతాను. కాదనకండి.. నాకు రక్తమంటే విపరీతమైన భయం. ముందు మీరు వాళ్ల పొట్టలు కోస్తే తప్పకుండా రక్తం వస్తుంది. అది చూసి తట్టుకునే శక్తినా దగ్గర లేదు. అందుకని దయచేసి ముందు నా పొట్ట కోసి చూడండి..." అని వేడుకుంటాడు.

గ్రామ పెద్ద అంగీకరిస్తాడు. ముందుగా దొంగ పొట్ట కోసి చూస్తాడు. ఎటువంటి వజ్రాలు కనిపించవు. విపరీతంగా రక్తస్రావమై దొంగ కిందపడి చనిపోతాడు.

"ఓరి దేవుడో...నేను అకారణంగా ఒక వ్యక్తిని పొట్ట కోసి మరీ చంపేశాను. నా చిలుక నిజంగానే తప్ప చెప్పింది" అని విపరీతంగా బాధపడిపోయి మిగతా ముగ్గురినీ వదిలేస్తాడు.

అమాయకులైన ముగ్గురినీ కాపాడగలిగానన్న తృప్తి దొంగ కళ్లల్లో కనిపిస్తుంది. ముగ్గురు స్నేహితులూ సంతోషంగా ఇంటికి వెళతారు. తమ దగ్గర వున్న వజ్రాలను అమ్మి సొమ్ము చేసుకుంటారు. ధనవంతులౌతారు. అయితే తమ ప్రాణాలు కాపాడడంకోసం దొంగ చేసిన ప్రాణత్యాగాన్ని మాత్రం వారు జీవితాంతం గుర్తుంచుకుంటారు. పైగా అతని జ్ఞాపకంగా కష్టపడడం అలవాటు చేసుకుంటారు. వారిలో వచ్చిన మార్పు చూసి రాజు, మంత్రి, వ్యాపారి ఎంతగానో సంతోషిస్తారు.

(అయిపోయింది)